

16వ పేజీలో...

## ప్రత్యేక ఉపాధ్యాయులుగా సమాజంలో మీ బాధ్యత ఎంతో ఉన్నతమైనది

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 16, మే 2025 | 16 పేజీలు




16వ పేజీలో...

## జూన్ 15కల్లా గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు..

# పూర్తి చేయండి

- దేశంలో ఎక్కడా లేనివిధంగా సత్తుపల్లిలో మూడు ఎగ్జిట్ లు
- సర్వీసు రోడ్లు మంజూరుకి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తా
- గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు తీరు పరిశీలించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త**

ఖమ్మం టుదేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా( ఎన్ హెచ్ ఎ ఐ ) గ్రీన్ ఫీల్డ్ హైవే పచ్చటి పొలాల మధ్య 163 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే





16వ పేజీలో...

## ఆయిల్ ఫాం సాగు..

# లక్ష్యాలను చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
- ప్రతి వారం ఆయిల్ పామ్ ఫీల్డ్ విజిట్ అధికారుల సమీక్షలో కలెక్టర్

**ఖమ్మం, మే 15, ప్రభాతవార్త**

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్



ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విసీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్








8వ పేజీలో...

## కార్మికుల సంక్షేమమే

# సంస్థ లక్ష్యం

- ఖర్చుకు వెనుకాడకుండా నాణ్యమైన వైద్యం
- అన్ని రకాల స్పెషలిస్టు వైద్యుల నియామకం
- కొత్తగూడెం కార్పోరేట్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ
- సింగరేణి సీఎండీ బలరాం










# శిక్షణలు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచుతాయి

**అధునాతన బోధన ఉపాధ్యాయుల లక్షణంగా ఉండాలి**

**ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుచూపుతో వ్యవహరించాలి**

**21వ శతాబ్దపు నైపుణ్యాలను ఉపాధ్యాయులు కలిగి ఉండాలి**

**విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలి**

**ఉపాధ్యాయుల శిక్షణలో సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లాలో జరుగుతున్నటువంటి ఉపాధ్యాయుల శిక్షణలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం రోజు సందర్శించి ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. శిక్షణలు ఏ విధంగా జరుగుతున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిక్షణ పొందుతున్న వివిధ సబ్జెక్టులలో శిక్షణ పొందుతున్నటువంటి ఉపాధ్యాయుల సమావేశపు హాలులలోకి ప్రవేశించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. శిక్షణలు ఎలా ఉన్నాయి? ఇంకా ఏమైనా నూతన పద్ధతులు , నూతన విషయాల పట్ల శిక్షణ అవసరము ఉందా అని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులందరూ అధునాతన బోధన పద్ధతులతో పాటు, 21వ శతాబ్దపు బోధన మెలకువలను కలిగి ఉండాలని, దానికోసము శిక్షణలు అవసరమని ఆమె తెలిపారు. ప్రభుత్వము బైలింగ్వల్ ద్విభాష పాఠ్యపుస్తకాలను అందిస్తుందని, వాటి యొక్క అవసరము ఎలా ఉందని , వాటి ఉపయోగం ఎలా ఉందని ,ఆమె ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఆంగ్లం నైపుణ్యాలు పెంచాలని, తరగతి గదిని డిజిటలైజ్ చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల యొక్క ప్రవర్తనలను గమనించి, వారికి నైతిక విలువల పెంపు పట్ల అవగాహన కల్పించాలని, మార్గదర్శనం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ను ఉపయోగించి బోధన చేయాలని, ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వాడటం ద్వారా విద్యార్థుల యొక్క అభ్యసనము సులువు అవుతుందని ఆమె తెలిపారు. గత మూడు రోజులుగా స్కిల్ స్టార్ కు ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్నటువంటి శిక్షణలలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గణితము, ఆంగ్లము ,సాంఘిక శాస్త్రము, ఉర్దూ ఉపాధ్యాయులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, మండల స్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ కొనసాగుతోంది. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సెంటర్ ఇన్చార్జిల, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.



# ఈ నెల 25 యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష

**జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలు పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...**

**కలెక్టర్ ప్రావీణ్య..**

*ప్రభాతవార్త సుబేదారి:*

యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మే 25న జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సి న ఏర్పాట్లపై అధికారులతో సమీక్షి ంచారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ కోసం హనుమకొండ జిల్లా పరిధిలో 10 పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను 4141 మంది అభ్యర్థులు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉంటుందన్నారు. మొదటి సెషన్ పరీక్ష మే 25న ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు, రెండో సెషన్ లో పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు 30 నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 తర్వాత, మధ్యాహ్నం 2 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోని కి అనుమతించరని పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు అందులో పేర్కొన్న గుర్తింపు కార్డులలో ఏదైన ఒక కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్



ఎ ్ రి క ్ ం ా ల ు అనుమతించబడవన్నారు. పరీక్ష కేంద్రానికి అడ్మిట్ కార్డు తో పాటు పెన్ను, పెన్సి ల్ను వెంట తెచ్చుకోవాలన్నారు చేతి గడియారాలు కూడా అనుమతించబడవని అన్నారు. యుపిఎస్సి ప్రిలిమినరీ పరీక్షలు ఉన్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉదయం 6 గంటల నుండి పరీక్ష పూర్తయ్యే వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తను అందుబాటులో ఉంచి అవసరార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. యూపీఎస్సీ పరీక్షలను నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. పరీక్ష నిర్వహించే రోజున ఆర్టీసీ బస్సు లు ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, డీఈఓ వాసంతి, టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ మధుసూదన్ రావు, తహసీల్దార్లు, పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తాగిన మత్తులో యువకుని పై దాడి

*ప్రభాత వార్త ఎల్కతుర్తి.*

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన వల్లెపు రాజు పై దామేర గ్రామానికి చెందిన ఆలకుంట అనిల్ 30 అలకుంట తెల్ల రాజు 20 వల్లేపు అభి 19 అనువారు బుధవారం రాత్రి 6 గంటల సమయంలో తాగిన మత్తులో ఉండి నాపై దాడి చేసినట్లు ఎలుకతుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు మీడియాకు వివరించారు ఈ సందర్భంగా వాళ్లేపు రాజు మాట్లాడుతూ పందుల విషయంలో చిన్న గొడవ కారణంగా ముగ్గురు నాపై దాడి చేశారని తన ఫిర్యాదులు పేర్కొన్నారు వారిపై చట్టరీత్య చర్య తీసుకొని నాకు న్యాయం చెయ్యాలని వారితో నాకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ........



# అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**ఎల్ ఆర్ ఎస్ గడువు పెంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి: టౌన్ ప్లానింగ్ అధికారుల తో సమీక్ష..**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు, ఎల్ ఆర్ ఎస్ పురోగతిని సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లా డుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల సౌకర్యార్థం అనధికార ప్లాట్లు, లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం 25!! రీబెట్ తో ఈ నెల 31 వరకు గడువును పొడగించిందని, ఈ సువర్ణ అవకాశాన్ని




నగరవాసులు సద్వినియోగం చేసుకోవానెలా ప్రోత్స హించాలని అధికారులను సూచించారు. ఇప్పటివరకు 30,500 దరఖాస్తులు స్వీకరించడం ద్వారా రూ.130.50 కోట్లదాయం బల్దియా కు సమకూరుందని, రెగ్యులేషన్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు త్వరితంగా ప్రొసీడింగ్స్ అందజేయాలని ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో అనధికారిక లేఅవుట్లు వెలియకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ జి,రవీందర్, ఏసీపీలు రజిత ,ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి టి పి ఎస్ ఏర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర

*ప్రభాతవార్త సుబేదారి:*

గురువారం రోజు సాయంత్రం 59వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్ కేతిరెడ్డి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను ఎన్జీవోస్ కాలనీలోని స్నేహ నగర్ ఆంజనేయస్వామి దేవాలయం నుండి ప్రారంభమై పురవీధుల్లో ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భవాని నగర్ లోని భవాని మాత ఆలయం నుండి ఎక్సైజ్ కాలనీలోని శ్రీ లక్ష్మీ ్ర గణపతి దేవస్థానం వద్ద కు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ భక్తులు భజనలు చేస్తూ శోభాయాత్రను



# షార్ప్ కిడ్స్ అబాకస్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

షార్ప్ కిడ్స్ అబాకస్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం గురువారం శాంతి గురు రాజ్ ఆధ్వర్యంలో ప్రారంభమైందిఅబాకస్ వలన జ్ఞాపకశక్తి ,స్థిరత్వం మానసిక స్థితి మెరుగవుతుందిగణితంలో కష్టమైన లెక్కలను సైతం క్షణాల్లో సులువుగా చేయగలిగే మేధాశక్తి పెరుగుతుంది .ఎంసెట్ ఐఐటి త్రిబుల్ ఐటీ మొదలగు పరీక్షలలో లెక్కలను సులభతరంగా చేయడానికి వీలవుతుంది అబాకస్ అనేది మెదడుకు ఒక వ్యాయామం షార్ట్ కిడ్స్ అబాకస్ సుమారు 15 సంవత్స రాలుగా వరంగల్లో నిర్వహించబడుతుంది త్రినగరంలో 18 అబాకస్ సెంటర్లు నడపబడుతున్నాయి. ఈ సెంటర్లన్నీ కూడా నైపుణ్యం కలిగిన గృహిణిలచే నడపబడుతున్నాయి ఈ వేసవి శిబిరాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సి ందిగా సంస్థ నిర్వాహకులు కోరారు.



# హెల్త్‌సెంటర్ మెంబర్ ఇన్చార్జిగా ఆచార్య ప్రసాద్ కొనసాగింపు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 15 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్ర మెంబెర్ ఇంచార్జ్‌గా ఆచార్య ఎన్.ప్రసాద్‌ను తిరిగి ఉత్తర్వులు వెలువడే వరకు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారి చేసిన రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య ప్రసాద్‌ను



# విద్యుత్ షాక్ తో యువతి మృతి ప్రాణం ఖరీదు లక్ష..?

**అన్నపురెడ్డిపల్లి / చంద్రుగొండ ప్రభాతవార్త :**

గత పది సంవత్సరాల క్రితం కొత్తగూడెం నుండి మర్రిగూడెం గ్రామం లో ఫారెస్ట్ నర్సరీలో పని చేసే అందుకు వచ్చి కుటుంబ భారాన్ని మోస్తున్న క్రమంలో బ్రతుకును దెరువు కోసం వెళ్లి బ్రతుకు చాలించిన సంఘటన మండలంలో గురువారం. చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలోని తల్లి తండ్రిని కోల్పోయి అనాథలుగా గ్రామానికి చేరుకొని ఫారెస్ట్ నర్సరీలో పనిచేస్తున్న వారిని గుర్తించిన అప్పటి కలెక్టర్ అనుదీప్ కరుణించి అదే గ్రామంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఒక ఇల్లు కేటాయించడంతో దానిలోనే తలదాచుకొని కూలినాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో గురువారం జరిగిన ఘటనలలో ఆ కుటుంబంలో పెద్ద దిక్కుగా ఉన్న అమ్మాయి విద్యుత్ షాక్ తో మృతి పై గ్రామస్థులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అబ్బుగూడెం శివారు కేసీఆర్ కాలానికి చెందిన మామిడి రేమల్య(20)మర్రిగూడెం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తుర్పారు పోసేందుకు ఆమె అక్కతో పాటు మరికొంత మంది కూలీలతో కలసి వెళ్లి తూర్పారు పొసెందుకు మిషన్ కోసం కరెంట్ తీగలను యల్టి లైన్ పై వేయపోయి లేవన్ కేవి వైర్లు పై వేయడంతో తూర్పారు మిషన్ అనుకొని వున్న మామిడి రెమల్య కు కరెంట్ షాక్ తగలడంతో అక్కడక్కడే మృతి 20 సంవత్సరాలు చెందింది అని తెలియజేశారు.మృతిరాలు అక్కతో పాటు మరో మహిళకు కూడా స్వల గాయాలు అయినాయి వారిని 108 వాహనంలో హాస్పటల్ కి తరలించారు అని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం సుమారు 20 రోజులు నుండి నిర్వహిస్తున్న ధాన్యం తూర్పారు పోసేందుకు కరెంట్ అనుమతులు లేకుండా ప్రమాధకరంగా కరెంట్ తీగలును యల్టి లైన్ పై తగిలిస్తున్నారు అని ధాన్యం కొనుగోలు సిబ్బంది నిర్లక్ష్యం వలన విద్యుత్ శాఖ అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వలన ఓ నిండు ప్రాణం పోయింది అని పలువురు గ్రామస్థులు వారిని బహిరంగంగానే విమర్శిస్తున్నారు.ఆమె ప్రాణానికి ఒక లక్ష రూపాయలు విలువ కట్టి కుటుంబ సభ్యులకు ఇస్తామని ప్రచారాలు జరుగుతుండటంతో మృతురాలు పెద కుటుంబంలో పుట్టి అకాల మరణం






చెందడంతో ఆమె ప్రాణానికీ లక్ష విలువ కట్టడంతో ప్రాణం విలువ లక్ష అని పలువురు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.ఆమె లేని లోటు కుటుంబానికి ఎవరు తీర్చలేరు అని ప్రభుత్వం వారికి 20 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని పలువురు డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి లక్ష కాదు 20 లక్షలు ఆర్థిక సాయం అందించాలి

**- మొగిలి రామకృష్ణ బీజేపీ మండల నాయకులు**

మృతురాలి కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తానని చేతులు దులుపుకున్నారు లక్ష కాదు ప్రభుత్వం స్పందించి 20 లక్షలు ఆర్థిక సాయం అందించాలని బిజెపి మండల నాయకులు మొగిలి రామకృష్ణ డిమాండ్ చేసినారు అదేవిధంగా మృతికి కారకులైన విద్యుత్ శాఖ మరియు పి పి సి అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఓ నిండు ప్రాణం బలైపోయింది కావున నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేసినారు.

# దారి దోపిడికి పాల్పడిన వ్యక్తుల అరెస్టు

**- వివరాలు వెల్లడించిన డీఎస్పీ సతీష్**

**పాల్వంచ టౌన్, మే 15 - ప్రభాతవార్త:**

రాత్రి సమయంలో వెళ్తున్న వారిని అడ్డగించి వారి వద్ద నుంచి డబ్బులు, మొబైల్ ఫోన్‌ను లాక్కున్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పాల్వంచ డీఎస్పీ సతీష్ అన్నారు. పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 12వ తేదీ రాత్రి సుమారు 10:00 గంటల సమయంలో పాల్వంచ పట్టణ పరిధిలోని కరకవాగు నుంచి సోనియా నగర్ పోయే దారిలో పాల్వంచకి చెందిన తిరుమల రాజు, అతని బావ మంగయ్య ఇద్దరూ కలిసి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా మార్గ మధ్యలో శేఖరంబంజర ఊరి చివరన రైల్వే ట్రాక్ పక్కనే గల రోడ్డుపై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆటోని అడ్డంగా నిలిపి మోటార్ సైకిల్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి వారిని కొట్టి వారి వద్ద నుంచి ఒక సెల్ ఫోన్, రూ. 5000 నగదు బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పారిపోయారని, తిరుమల రాజు అనే వ్యక్తి 13వ తేదీన పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఫిర్యాది ఇచ్చిన ఆధారాల ప్రకారంగా ఆటో నెంబర్, ఆటో



వెనుక సోగ్గాడు అని వ్రాసి ఉంటుంది అని తెలుపగా ప్రకారం దర్యాప్తు చేస్తుండగా, గురువారం మధ్యాహ్నం ఇట్టి నేరానికి పాల్పడి నటువంటి వ్యక్తుల గురించి నమ్మదగిన సమాచారం రాగా, ఇట్టి వ్యక్తులను పాల్వంచ నవభారత్ ఏరియాలో పట్టుబడుగా వీరిని విచారించగా ఇట్టి వ్యక్తులు నేరానికి పాల్పడినట్టు అంగీకరించారు. అనంతరం ఇట్టి వ్యక్తుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన పాల్వంచపోలీసులు ఫిర్యాదు వద్ద బలవంతంగా లాక్కున్న స్మార్ట్ మొబైల్‌ను, వీరు ఖర్చుపెట్టగా మిగిలిన 1500 నగదు స్వాధీనం చేసుకోబడింది. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచటం జరుగుతుంది. శేఖరంబంజరకు చెందిన బానోత్ కిషోర్, బానోత్ కుమార్, భుక్య పవన్‌లు ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి: డీఎస్పీ

**పాల్వంచ క్రైం, మే 15 - ప్రభాతవార్త:**

శాంతియుత వాతావరణంలో మతపరమైన పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ అన్నారు. జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా డిఎస్పి సతీష్ కుమార్ పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం మత పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో



సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. వచ్చేనెల జరగబోయే బక్రీద్ పండుగ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిఎస్పి సతీష్ కుమార్ ఆదేశించారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో పాల్వంచ ఇన్స్పెక్టర్ కే సతీష్, పాల్వంచ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రీ. సుమన్, మత పెద్దలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పేకాట రాయుళ్ల అరెస్టు

**- ఇరవైవేల రూపాయలు, తొమ్మిది సెల్ ఫోన్లు స్వాధీనం**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 15 :**

అశ్వాపురం మండలంలోని పాములపల్లి మిషన్ భగీరథ పంప్ హౌస్ దగ్గర పేకాట ఆడుతున్న పదిమంది పేకారాయుళ్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని,వారి వద్ద నుంచి ఇరవైవేల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేకాట ఆడుతూ పట్టుబడిన వారిలో ఒకరు పోలీస్ కానిస్టేబుల్ కూడా ఉన్నారని అశ్వాపురం సిఐ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ అశ్వాపురం మండలంలో పేకాట, కోడిపందాలు, పశువుల అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే సహించేది లేదని ఎవరైనా సమాచారం అందించినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమాచారం ఉంటే 8712682093 నెంబర్ కి ఫోన్ చేసి తెలుపగలరని సీఐ ఒక ప్రకటన లో తెలిపారు.

# సారా విక్రాయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**- ఎస్సై రాజ్ కుమార్**

**పినపాక ప్రభాతవార్త, మే 15:**

మండల పరిధిలో నాటుసార విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు అయిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామంలో కిరాణం షాపులో ఓ వ్యక్తి సార అమ్ముతున్నాడని సమాచారం తెలుసుకోని సిబ్బంది తో కలిసి దాడి చేయగా అతని వద్ద 7 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అనంతరం ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.నిషేధిత సారాను తయారుచేసిన, అమ్మిన,తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఇరిగేషన్ లస్కర్ బండి రాజమ్మ మృతి

**- నివాళులర్పించిన డిఈఈ శంకర్, ఏఈఈ శ్యామ్**

**కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పొన్నెకల్లు సెక్షన్ లో ఇరిగేషన్ విభాగంలో లస్కర్ గా పనిచేస్తున్న పండితాపురం గ్రామానికి చెందిన బండి రాజమ్మ (60) గురువారం ఉద యం మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. పొన్నెకల్లు లిఫ్ట్ కెనాల్ విధులు నిర్వహించిన క్రమంలో ఎండ దెబ్బకు గురయ్యారని ఈ క్రమంలో ఆమె తన నివాసగృహంలో మృతి చెంది నట్లు పేర్కొన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.కాగా రాజమ్మ మృతదేహం కు ఇరిగేషన్ డి ఈఈ భూక్యా శంకర్, ఏఈఈ శ్యామ్ నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రాజమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వారు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వర్క్ఇ న్స్పెక్టర్ ఫిరంగి నరసయ్య, లస్కర్లు శ్రీను, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20నజరిగే కార్మిక సమ్మె, గ్రామబంధును జయప్రదం చేయండి

**-భద్రాచలంలోని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరణ**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



కార్మికుల హక్కులు హరించే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపులోభాగంగా మే 20న జరిగే దేశవ్యాపిత కార్మిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని అఖిల భారత ఐక్యరైతుసంఘం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో రంగారెడ్డి సమ్మె కరపత్రాలను పలువురితో కలిసి ఆవిష్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను రద్దు చేసి కార్పోరేట్ కంపెనీల కు అనుకూలమైన 4లేబర్‌కోడ్‌లను తెచ్చిందని విమర్శించారు. ఇట్టి కార్మిక వ్యతిరేక విదానాలను విడనాడాలని,అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకురాలు కెచ్చెల కల్పన , డివిజన్ నాయకులు సాయన్న, శివ మహిళా సంఘం నాయకులు శాంతక్క, కుమారి, రమాదేవి ,షకీరా , నసీమా, లక్ష్మి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి

**-మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు రమణమూర్తి**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్లో జరగనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు తెలంగాణ సామాజిక ఉద్యమకారులు,ఎంఎల్‌సి డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొననున్నారని,కావున ఈ సదస్సుకు వేలాదిగా బడుగు,బలహీన వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.ఆదివారం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు,పలు ప్రజా, కుల సంఘాలు, సంయుక్తంగా భద్రాచలం పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుని పురస్కరించుకొని గురువారం జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. సమావేశానికి గౌరవ అతిథులుగా పార్లమెంట్ సభ్యులు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పలువురు రాష్ట్ర నాయకులు,పలు సంఘాలకు చెందిన నాయకులు,పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మేధావులు, విద్యావేత్తలు, అంబేద్కర్ వాదులు, పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడేళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, మహిళా జిల్లా కార్యదర్శి మద్దేటి జయ,చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, ఐటీసీ ఉద్యోగ సంఘాల నాయకులు కొంగూరు శ్యామ్, నాయకులు కార్లపూడి సుందర్ పాల్, పప్పుల జయ, బొజ్జ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన గురుకులంలో విజయవంతంగా స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ 810 సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ గురువారం భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. భద్రాచలం ఐటిడిప ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశానుసారం ఆర్.సి.ఓ అరుణ కుమారి ఆధ్వర్యంలో వివిధ కోర్సులకు మొత్తం విద్యార్థులు 810 సీట్లకు గాను 450 సీట్లు పారదర్శకంగా బాలురకు కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని, మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి సంబంధించి తదుపరి చర్యలు త్వరలో ప్రకటించబడతాయని అన్నారు.ఈనెల 16 శుక్రవారం బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ గిరిజన గురుకుల పాఠశాల(బాలికలు) భద్రాచలం నందు నిర్వహించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ దేవదాస్, దమ్మపేట ప్రిన్సిపాల్ సీతారాం,గుండాల ప్రిన్సిపాల్ వీరస్వామి, సత్యనారాయణ, సింగరేణి ప్రిన్సిపాల్ భాస్కర్, తిరుమలయపాలెం ప్రిన్సిపాల్ హరికృష్ణ, భద్రాచలం ప్రిన్సిపాల్ పద్మావతి, కె.ఎస్.డిసైడ్ ప్రిన్సిపాల్ రమేష్, సురేష్ వివిధ కళాశాలల లెక్చరర్స్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

**-ఐటడిప పీవో బీ.రాహుల్**

**భద్రాచలం,ప్రభాతవార్త :**



2025 - 26 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో మొత్తం 08 (భద్రాద్రి కొత్తగూడెం07, ఖమ్మం 01) తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో నడపబడుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరమునకు సీబీఎస్ఈ సిలబస్‌లో ఎంపీసీ, బై పీ సీ , సీ ఈ సీ , హ్యు మ ని టీ స్ గ్రూపులలో ప్రవేశం పొందుటకు 2024 - 25వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన గిరిజన బాలబాలికల నుండి ఈనెల 16 నుండి 24 వ తేదీ వరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిప ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈఎంఆర్ఎస్ విద్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈఎంఆర్ఎస్ గండుగులపల్లి, గుండాల బాలికలకు ఎంపీసీ, సీఈసీ గ్రూపులకు, ఈ ఎం ఆర్ ఎస్ పాల్వంచ బాలికలు ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులకు, ఈ ఎం ఆర్ ఎస్ టేకులపల్లి బాలురు బైపీసీ, సీఈసీ గ్రూపులకు, ఈ ఎం ఆర్ ఎస్ దుమ్ముగూడెం బాలురు మరియు బాలికలు ఎంపీసీ, బైపీసీ, హ్యూమనీటీస్ గ్రూపులకు, ఈఎంఆర్ఎస్ చర్ల, ములకలపల్లి, సింగరేణి బాలురు, బాలికలకు ఎంపీసీ, బైపీసీ, సిఇసి గ్రూపులలో ఖాళీలు కలవని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థిని, అభ్యర్థులకు ఎంపిక పదవ తరగతిలో సీజీపీఏ/సీబీఎస్ఈ మెరిట్ మార్పుల ఆధారంగా కౌన్సిలింగ్లో వారికి అడ్మిషన్ ఇవ్వబడునని, అట్టి కౌన్సిలింగ్ ఈనెల 26న ఉదయం 9 గంటలకు ఈఎంఆర్ఎస్ చర్ల (భద్రాచలం) నందు నిర్వహించబడునని అన్నారు. కావున గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.




## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ఈ గెలుపు స్ఫూర్తి

**-వరుసగా రెండవసారి గెలవడంపై చంద్రబాబు హర్షం**

**సారపాక, ప్రభాతవార్త :**

ఐటీసీ పీఎస్‌పీడీ భద్రాచలం యూనిట్ నందు టీఎన్‌టీయూసీ వరుసగా రెండవసారి గెలవడంపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేస్తూ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, వారి టీం సభ్యులను అభినందించడం జరిగింది. ఈ గెలుపు తెలంగాణ తెలుగుదేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన సమావేశానికి ఇటీవల ఐటీసీ ఎన్నికల్లో గెలుపొందిన టీఎన్‌టీయూసీ నాయకులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, కనకమెడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో 200 మంది టీఎన్‌టీయూసీ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నారా చంద్రబాబు నాయుడు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారానికి ఇన్ని సంవత్సరాలు దూరంగా ఉన్నప్పటికీ యూనియన్ ఎన్నికల్లో గెలుపొందడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా మంచి చేసి మళ్లీ గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్ చంద్రబాబు నాయుడుని తెలంగాణ తెలుగుదేశం పార్టీపై దృష్టి పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. దీనికిగాను చంద్రబాబు నాయుడు తప్పకుండా భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ఒక బలమైన పార్టీగా ఎదగడానికి తగిన చర్యలు చేపడతానని తెలియజేశారు. ఈ సమావేశంలో పినపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు టీఎన్‌టీయూసీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-కొండా ప్రవీణ్**



**దుమ్ముగూడెం, మే 15 (ప్రభాతవార్త) :**

రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని ఆ పథకం అమలు చేస్తూ ఉన్న సందర్భంలో ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం నియోజకవర్గం లో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఎస్సీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని బీఎస్పీ దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఆసరాగా ఉండడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని, అయితే ఈ పథకం దరఖాస్తు చేసుకునేటప్పుడు సుమారు 250 యూనిట్లు కు పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందులో లక్ష నుండి నాలుగు లక్షల వరకు ఆ యూనిట్ల లోను లు ఉన్నాయని అన్నారు. ఆ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత రెండు నుంచి నాలుగు లక్షల వరకు ఉన్న లోన్లకు దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. అయితే ఆ పథకం ద్వారా లోన్లు మంజూరు చేయాల్సిన సమయం ఇప్పుడు వచ్చేసరికి ప్రభుత్వం అప్పుడు చెప్పిన 250 యూనిట్లును కుదించి ఇప్పుడు కేవలం 50 యూనిట్లకు మాత్రమే అనుమతి ఇచ్చింది అది కూడా 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు మాత్రమే ఉన్న యూనిట్లను అనుమతిని ఇచ్చింది ప్రభుత్వం ఏదైతే తీసివేసిన యూనిట్లు ఉన్నాయో ఆ యూనిట్లకు అధిక సంఖ్యలో దరఖాస్తులు నిరుద్యోగ యువత చేసుకున్నారని అన్నారు. తక్షణమే ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం అన్ని యూనిట్లను మంజూరి చేయాలని లేదా కనీసం ఎస్సీ, బీసీలకు యూనిట్లను మార్చుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల యువతను ఐక్యం చేసి ఉద్యమిస్తామని తెలిపారు.

# తక్షణమే సీఎం క్షమాపణ చెప్పాలి...

## - మంత్రులు రాజీనామా చేయాలి. ..

## - తెలంగాణ ఆడబిడ్డలతో అందాలభామలకు కాళ్ళు కడిగించడమేంటి ?

## - దేశ వ్యాప్త సమ్మెలోపు సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

## - బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి

**కొత్తగూడెం, మే 15 - ప్రభాతవార్త:**



అందాల పోటీలతో రాష్ట్రానికి ఒరిగేదేమున్నదని, ఈపోటీల నిర్వహణ వల్ల వరంగల్, హైదరాబాద్ ఖ్యాతి ఇసుమంతైనా పెరుగుతుందా..? సీఎం రేవంత్ రెడ్డి తుగ్గక్ నిర్ణయాల వల్ల దేశంలో తెలంగాణ పేరు అంధపాతాళానికి పడిపోయిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందాల పోటీలకు రూ.200కోట్లు ఖర్చు పెట్టి నిర్వహిస్తున్నారని వాటి వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి ఆవకాశాలేమైనా పెరుగుతాయా? వస్తాయా !అని కాంగ్రెస్ సర్కార్ ను ప్రశ్నించారు. అందాలభామలు వరంగల్ వస్తున్నారని మోరీలు కనపడకుండా పరదాలు కట్టారని, రోడ్డు వెంట ఉన్న చిరువ్యాపారుల దుకాణాలను అక్కడి నుంచి ఎత్తేశారని ఇది ఎంతవరకు సమంజసమన్నారు. వరంగల్ కు వచ్చిన అందాలభామల కాళ్ళను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించడమేమిటి అని దీనిని తెలంగాణ సమాజం ముమ్మాటికి వ్యతిరేకిస్తున్నాదని, కాంగ్రెస్ పార్టీలో బానిసత్వపు ఆనవాళ్ళు ఇంకా పోలేదని విమర్శించారు. రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ వారసులైనా, సమ్మక్క సారక్కల పౌరుషంతో పోరాటం చేసిన ఈ గడ్డలో ఆడబిడ్డలను చులకనగా చూసి, కాళ్ళు కడిగించిన ఘటన యావత్తు సమాజాన్ని నివ్వెరపోయేలా చేసిందని, ఈ ఘటనపై తక్షణం సీఎం రేవంత్రెడ్డి క్షమాపణ ప్పాలని, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, కొండసురేఖ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పోరాటల పురిటిగడ్డలో ఆడబిడ్డలను అవమానించిన కాంగ్రెస్ సర్కార్ ను చరిత్ర క్షమించదని దీనిని ఎన్నటికీ మరువబోమన్నారు. అతిథిదేవోభవ అంటే ఈ ప్రాంతానికి వచ్చిన ఎవరినైనా గౌరవిస్తామని, మర్యాదనిస్తామని కానీ కాళ్ళు కడిగే కొత్త సాంప్రదాయాన్ని రేవంత్రెడ్డి తీసుకువచ్చారని ఇది ప్రపంచముందు తెలంగాణ, భారతదేశ గౌరవాన్ని మంటగలపడమేనని, విదేశీయురాలైన సోనియా, రాహుల్ ల మెప్పు కోసం సీఎం రేవంత్ ఈ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రేస్ నిర్వహిస్తే రూ.700కోట్ల వ్యాపారం జరిగిందని, అనేక మంది దేశంలోని క్రీడాకారులు, పారిశ్రామిక వేత్తలు, సినీనటులు ఈవెంట్ కు వచ్చారని, కానీ అందాలపోటీల వల్ల ఏం లాభం లేదన్నారు. పంటలు పండక, పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయక రైతు బక్కచిక్కి శల్యమైపోతున్నారని, వారికి భరోసానిచ్చే విధంగా పరిపాలన చేయాల్సింది పోయి తుగ్లక్ నిర్ణయాలతో పాలనను ఆటకెక్కించారని విమర్శించారు.ఆరు గ్యారెంటీలను, 420హామీలను అమలు చేయలేకనే అందాల పోటీలంటూ తెరమీదకు తీసుకువచ్చి సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పటాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందినదిగా చూపిస్తే, కాంగ్రెస్ సర్కార్ పరిపాలన చేతకాక దేశంలోనే జీరో స్థాయికి తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డిని నమ్మడం లేదని, అప్పు పుట్టడం లేదని తప్పించుకుంటున్నారని కానీ బీఆర్ఎస్ పార్టీ నిన్ను వదలదని, ఇచ్చిన హామీలు నెరవేర్చేదాక ఉద్యోగులు, రైతులు, కార్మికులు, కర్షకులు, నిరుద్యోగుల వెంట ఉండి పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. సరస్వతి పుష్కరాల్లో కటౌట్ కట్టారని, సీఎం, మంత్రుల కాళ్ళ కింద సరస్వతి దేవతామూర్తుల చిత్రాలు పెట్టడమేమిటి, ఈ చర్య ముమ్మాటికి దేవుళ్ళను అవమానించడమేనని, బుద్ధి, జ్ఞానం లేకనే ఇలాంటి చౌకబారు పనులకు పాల్పడుతున్నారన్నారు. ఇక ఎన్నికల్లో సింగరేణి ఉద్యోగులకు 250 గజాల స్థలం ఇస్తామని చెప్పి కార్మికులతో ఓట్లేయించుకొని హామీని నెరవేర్చలేదని, ఇన్ కామ్ టాక్స్ రద్దు చేపిస్తానని చెప్పి తప్పించుకుంటుందని, ఎట్టి పరిస్థితుల్లోను ఈ నెల 20న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలోపు సింగరేణి కార్మికుల ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో నిన్ను, నీ మంత్రి వర్గాన్ని ప్రజాక్షేత్రంలో నిలబెడతామని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, చుంచుపల్లి మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, సీనియర్ నాయకులు తొగరు రాజశేఖర్, వేముల ప్రసాద్ బాబు, పల్లపు రాజు, సింధు తపస్వి, రామిళ్ళ మధుబాబు, ఖాజా భక్ష్, సతీష్, మునీర్, పురుషోత్తం, పూర్ణచందర్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి : జేఏసీ

**రుద్రంపూర్, మే 15 - ప్రభాతవార్త:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏ పరిశ్రమను ప్రభుత్వ రంగంలో లేకుండా కార్పొరేట్లకు కట్టబెట్టాన్ని వ్యతిరేకిస్తూ మే 20 తారీకున సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి, ఐ ఎన్ టి సి, సిఐటియు, టీజీబికేఎస్, ఐ ఎఫ్ టి యు సంఘాల నేతలు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం ఏరియా ఎస్ ఎన్ పి సి మరియు ఆర్ సి హెచ్ పి లో జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఫిట్ మీటింగ్లో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మల్లిఖార్జున్, ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టీజీబికేఎస్ బ్రాంచి కార్యదర్శి గడప రాజయ్య కార్మిక సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించారు. కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన దగ్గర నుండి కొత్త లేబర్ కోడ్స్ అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను అరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనను ఉపశమరించుకోవాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుంది దీనిని నిరసిస్తూ మే 20 తారీకున సమ్మె సింగరేణిలో విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. నాలుగు




లేబర్ కోడ్ లు రద్దు కోసం భారతదేశ కార్మిక వర్గం ఉద్యమంలో సింగరేణి కొత్తగూడెం పర్మినెంట్/ కాంటాక్ట్ కార్మికులు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, ఐఎన్టియూసి, సిఐటియు నాయకులు గట్టయ్య, కత్తెర్ల రాములు, సంధ్యబోయిన శ్రీనివాస్ , హుమాయూన్, గడల నరసింహారావు , బూటకపు రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, కుమార స్వామి, అనుక్ రాజ్, మంతెని నరసింహ, గౌస్, దాసరి శ్రీనివాస్, నర్సింగ్, రమేష్ , అశోక్, ప్రేమ్, లాలహ్మద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20 దేశ వ్యాప్తసమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలి: భూక్య రమేష్

**కొత్తగూడెం టౌన్, మే 15 - ప్రభాతవార్త:**



మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కొత్తగూడెం పట్టణంలో ఉన్నటువంటి అన్ని వర్గాల కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక వర్గం అంతా పాల్గొని జయప్రదం చేయాలని భూక్య రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో ఆటో కార్మికుల వద్ద ,కార్ డ్రైవర్ కార్మికుల వద్ద, ఆర్టీసీ కార్మికుల వద్ద, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అన్ని అడ్డాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్స్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్లలో భూక్య రమేష్ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా సంపాదించిన సంపాదన మొత్తం టాక్స్ లకే కట్టే విధంగా ఉన్నటువంటి చట్టాలన్నీ రద్దుచేసి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. నాలుగు లేబర్ కోళ్ల రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కార్మికులు గణేష్ రవి నరసింహ సైదులు, వీరస్వామి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

## - జిల్లా పోలీసులందరికీ ఆదేశాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, మే 15 - ప్రభాతవార్త:**





జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం తమ కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకొని, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని ఆదా చేసుకుంటూ ప్రజలందరూ బాధ్యతగా తమ నివాస ప్రదేశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

# ఈఎంఆర్ఐ నూతన మేనేజర్గా శివకుమార్

**కొత్తగూడెం టౌన్, మే 15 - ప్రభాతవార్త:**





ఈ.ఎం.ఆర్.ఐ. గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతనంగా జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా 108 (అత్యవసర సేవలు) మరియు,102 (అమ్మ ఒడి),1962 (పశు సంచార) వాహనాలు, పార్థివ వాహనాల సేవలు అన్నింటికీ గాను ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ పర్యవేక్షణలో నడపబడుతాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఈ అత్యవసర సేవలను అందరూ సద్వినియోపరుచుకోగలరని కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు పుష్పగూచ్చలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల ఆశలు.. ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతోంది...



- నిధుల మంజూరులో రాష్ట్ర మంత్రులు సంపూర్ణాంగా సహకరిస్తున్నారు.
- నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా
- కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధి సత్తా ఏంటో రాష్ట్ర ప్రజలు గుర్తించారు.
- అభివృద్ధి నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే అధికారులదే బాధ్యత.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- పాల్వంచ మున్సిపాలిటీలో రూ: 3కోట్ల 20లక్షల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన.

**పాల్వంచ, మే 15 – ప్రభాతవార్త:**

ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తున్నట్టు కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగు, వెంగళరావు నగర్ కాలనీ రాహుల్ గాంధీనగర్ హమాలి కాలనీ వనమా కాలనీ వికలాంగుల కాలనీ వెంకటేశ్వర హిల్స్ కాలనీ కాంట్రాక్టర్స్ కాలనీ మార్కెట్ ఏరియా టీచర్స్ కాలనీ బొడ్డుగూడెం పాత పాల్వంచ ప్రాంతాలలో రూ 3కోట్ల 20 లక్షల రూపాయలతో సిసి రోడ్లు సిసి డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, వారి సహకారంతోనే నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, డీ సుధాకర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకట్రావు చెరుకూరి శేఖర్, మన్నెం వెంకన్న, వల్లపు యాకయ్య, గౌస్, శీతి రెహమాన్, కరీం, కోరే కృష్ణ, కొత్త సురేష్, బిక్కులాల్, బీవీ సత్యనారాయణ, జకరయ్య, గిరి, నిమ్మల రాంబాబు, ఆవుల సతీష్, భీమా నాయక్, కుర్రు రమేష్, గణేష్, ఆదినారాయణ, రాజేష్, బట్టు మురళి, పైడిపల్లి దుర్గా మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, రాందాస్, ఉపేందర్, పాల్వంచ సిఐ, ఎస్సై, ఎలక్ట్రికల్, మిషన్ భగీరథ ఏడి, పట్టణ మండల శి।లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉపాధ్యాయులుగా సమాజంలో మీ బాధ్యత ఎంతో ఉన్నతమైనది

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,**



**పాల్వంచ టౌన్, మే 15 – ప్రభాతవార్త:**

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వారికి కూడా సాధారణ పిల్లల వలె భవిష్యత్తు మీద నమ్మకాన్ని కలిగించడంలో ప్రత్యేక ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచలోని కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని భవిత కేంద్రాలకు కావలసిన మౌళిక వసతులను సమకూర్చడానికి తన వంతుగా తప్పక కృషి చేస్తానని, జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారికి కావలసిన ఉపకరణాలను అందించడం, అలాగే వారికి అనుకూలమైన విద్యను అందించడం తదితర కార్యక్రమాలను ప్రత్యేక ఉపాధ్యాయులు అత్యంత అంకితభావంతో చేపట్టాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాల్వంచలో జరుగుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం శిబిరాన్ని సందర్శించి, సాంఘిక శాస్త్రం సమాజం బాగుపడటానికి ఎంతో కీలకమని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కేవలం ఉపాధ్యాయులు గానే కాక సాంఘిక కార్యకర్తలుగా వ్యవహరించి బాలలను ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించవలసిన బాధ్యత ఉంటుందని దిశానిర్దేశం చేశారు. ఇదే కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బూడిదగడ్డను కూడా సందర్శించి అక్కడ గణిత ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్. కె. సైదులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధురవాణి, మంగమ్మ, వివిధ సబ్జెక్టుల డిఆర్పిలు కూడా పాల్గొన్నారు.

# పలుగు పారా పట్టి ఉపాధి పని చేసిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**- రైతులు అంతర పంటలు వేసి అధిక లాభాలు పొందండి**

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**చంద్రుగొండ ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ అనుకోకుండా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారి వద్ద ఉన్న పలుగు పార తీసుకొని వారితో కలిసి మట్టి పని చేసి అందర్నీ ఆశ్చర్య పరిచిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చంద్రుగొండ మండలంలో మార్నింగ్ వాక్ లో బాగంగా గురువారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. చంద్రుగొండ మండలంలో మంగయ్య బంజర, పోకలగూడెం, రావికంపాడు, గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా కలెక్టర్ మంగయ్య బంజర గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతు పకీరీ వ్యవసాయ క్షేత్రంలో నిర్మిస్తున్న పారం పౌండ్ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ... భూగర్భ జలాలు పెంపొందించడానికి, భవిష్యత్ తరాలకు నీటి ఎద్దటి నివారించడానికి ఫామ్ పౌండ్ నిర్మాణం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ ఫామ్ పౌండ్ నిర్మాణం ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి చెందటంతో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో కొంతమంది రైతులు ఫామ్ పౌండ్ లలో చేపల పెంపకం లో విజయం సాధించారని, అందరూ వారిని ఆదర్శంగా తీసుకొని లాభాలు గడించాలన్నారు. అనంతరం పోకలగూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీల ద్వారా నిర్మిస్తున్న పొలం బాటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కూలీలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు అవసరమైన పలుగులు, పారలు అందజేస్తామన్నారు. కూలీలతో ముచ్చటిస్తూ వారితో పాటుగా పలుగు, పార చేతబట్టి కలెక్టర్ పని చేశారు. పోకలగూడెం పంచాయతీ పరిధిలో లో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. రావికంపాడు గ్రామపంచాయతీ లో నిర్మిస్తున్న కమ్యూనిటీ పశుశాల పరిశీలించి షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో పలువురు రైతులు సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి, రైతులకు అంతర్ పంటలు వేయడం ద్వారా రైతులు ఏ విధంగా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంపీడీవో అశోక్, ఏవో నవీన్, ఎంపీఓ ఖాన్, ఏపీవో శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, బి కోటేశ్వరరావు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రధానిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై బీజేపీ ఫిర్యాదు

**పాల్వంచ టౌన్, మే 15 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం పాల్వంచ లో కొందరు "పెహల్గామ్ పాపం ముష్కరులదా లేక మోదీ దా లోగుట్టు పెరుమాళ్ కు ఎరుక" అని పోస్ట్ చేసినారు. అట్టి విషయం లో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినారు అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు 22 ఏప్రిల్ 2025న భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లా పహల్గామ్ సమీపంలోని బైసరన్ పచ్చిక మైదానంలో పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు పర్యాటకుల బృందంపై కాల్పులు జరిపారు, కనీసం 28 మంది మరణించాగా 20 మందికి పైగా గాయపడ్డారు. అట్టి విషయం దేశం లో ప్రజలందరు బాధపడ్డారు కానీ కొందరు కేవలం బీజేపీ పార్టీ మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి మీద ద్వేషం పెంచుకొని సోషల్ మీడియాలో భారత దేశం మీద మరియు దేశ సైనికులమీద,దేశ ప్రధాన మంత్రి గారి మీద విద్వేషపూరితంగా తప్పుడు సమాచారం ఇస్తు ఫేస్ బుక్ లో పోస్ట్ లు చేస్తున్నారు దానిలో భాగంగా పాల్వంచ లో కొందరు వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా దేశ ప్రధాని మోదీ గారు పెహల్గామ్ లో పర్యాటకులని చంపించాడు అని ఫేస్ బుక్ ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నాడు సోషల్ మీడియా లో ఇలాంటి తప్పుడు ప్రచారం చెయ్యడం వలన సార్వభౌమాధికారం,ఐక్యత మరియు సమగ్రత కు ముప్పు కలుగుతుంది అని అన్నారు. ఈ విధంగా సోషల్ మీడియా ద్వారా పోస్ట్ లు పెట్టిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో భట్టు నరేష్,మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, సన్నీలు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, మే 15 – ప్రభాతవార్త:**

పాల్వంచలో గురువారం జరిగిన పలు శుభకార్యాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్వంచ ప్రముఖులు కనగాల రాంబాబు జన్మదిన వేడుకల్లో కొత్వాల పాల్గొని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ కొత్త వెంకటేశ్వర్రావు(మెక్) కాంగ్రెస్ నాయకులు కందుకూరు రాము, గంధం నరసింహారావు, పులి సత్యనారాయణ, మహేష్ బాబు ఫ్యాన్స్ పాల్గొన్నారు. ఆడమ్స్ ఇంజనీరింగ్ కాలేజీ రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ టీచర్స్ కాలనీ నివాసి బుడగం బాలకృష్ణ శివకుమారీల కుమారుడు ఫని సాయికృష్ణ లక్ష్మీ కళ్యాణిల వివాహ రిసెప్షన్లో కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, ఎర్రంశెట్టి మధుసూదన రావు, బుడగం రామ్మోహన రావు బుడగం రమేష్ తదితరులు పాల్గొన్నారు . ముస్లిం మైనారిటీ నాయకులు మహమ్మద్ జాకీర్ కుమారుడు వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని వధూవరులకు షాదీ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మైనారిటీ నాయకులు మస్తాన్ ఖురేషి, అక్బర్ సమీర్, అబ్దుల్ రహీం, కరీం, ఖలీల్ ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు



# దుమ్ముగూడెం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేయాలి

- గోదావరి జలాలను పాలేరులో కలపాలి: సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు
- ఈనెల 20న జరిగే దేశ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- డివిజన్ వ్యాప్తంగా రైతు సదస్సులను నిర్వహించాలి
- సిపిఎంమాజీ జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు



బోనకల్, ప్రభాతవార్త:

దుమ్ముగూడెం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదిక మీద పూర్తి చేయాలని, గోదావరి జలాలను పాలేరులో కలపాలని, సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, మధిర డివిజన్ వ్యాప్తంగా తెలంగాణ రైతు సంఘం సదస్సులను నిర్వహించాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో గురువారం సిపిఎం మండల కమిటీ సమావేశం కందికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారీ విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు. దశాబ్దాల పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం 1996 వచ్చిందన్నారు. కానీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం అమలు చేయకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టంతో గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ఈ చట్టం అమలు కోసం సమగ్రమైన భూ సర్వే చేయకుండా ఎలా సాధ్యం అవుతుందో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని వారి డిమాండ్ చేశారు. భూ సమగ్ర సర్వే వల్లనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. భూ భారతి చట్టంలో ఉన్న లొసుగులను తొలగించాలని వారి డిమాండ్ చేశారు. తప్పు చేసిన అధికారులపై క్షేత్రస్థాయిలో బాధితులకు ఫిర్యాదు చేసే అధికారం లేకపోవడం వలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. భూ సర్వే కూడా ప్రభుత్వ సర్వే అధికారులతోనే చేయించాలని, ప్రైవేట్ సర్వే వారితో చేపిస్తే రైతులకు నష్టం జరుగుతుందని, సమగ్ర సర్వే జరగదు అన్నారు. ధరణి చట్టంలో పేర్కొన్న విధంగానే భూ భారత చట్టంలో కూడా కొన్ని రైతులకు నష్టం చేకూర్చే అంశాలను చేర్చారని, ఆ అంశాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం సి ఐ టి యు తో పాటు సిపిఎం నాయకులు విస్తృతంగా గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని కోరారు. కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు సిపిఎం పూర్తిస్థాయిలో సంఘీభావం, మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. మధిర నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఈ రైతు సదస్సులు నిర్వహించి, గ్రామ కమిటీలు కూడా వేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, చిట్టుమోదు నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, కేతినేని నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, నోముల పుల్లయ్య, దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు కొనసాగించండి..

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్



ములకలపల్లి మే 15, ప్రభాతవార్త :

గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్క ృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు అంతరించిపోకుండా నిర్వహించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహులు అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మంపేట పంచాయతీ, రాజీవ్ నగర్ లో భూమి పండగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన పెద్దలు మరియు యువతి యువకులు కుటుంబ సభ్యులతో కలిసి నేటికీ పాత తరం సాంప్రదాయాల ప్రకారం భూమి పండుగకు చేయడం సంతోషకరమన్నారు.ఈ సందర్భంగా ఆదివాసి సాంప్రదాయ ప్రకారము ఘనంగా స్వాగతం పలికారు. పండుగలో భాగంగా గిరిజన పెద్దలు యువకులతో కలిసి విలంబులతో కోడిగుడ్డును పూజించి, దానిని దేవుడు ఎదురుగా పెట్టి బాణాలతో పగలగొటారు. గిరిజన పెద్దలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు మర్చిపోకుండా ఏ కార్యం తలపెట్టిన ముందుగా గిరిజనుల సాంప్రదాయ ప్రకారం వారి దేవతలను పూజించి పనులు ప్రారంభిస్తారని అన్నారు. అలాగే దుక్కి దున్నే ముందు భూమి పూజలు చేసి విత్తనాలను దేవుని ముందు ఉంచి పూజలు చేసి వాటిని పొలాలలో చల్లితే పంటలు బాగా పండుతాయి అని విశ్వసించి కుటుంబ సభ్యుల వలె అందరూ పూజించిన విత్తనాలను పంచుకొని పొలాల్లో చల్లుకోవడం వారి ఐక్యమత్యానికి నిదర్శనం అని అటువంటి విత్తనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిదంగా మారుమూల గ్రామమైన గుండాలపాడును జేసీ శర్మ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన సమయంలో ఆ గ్రామాన్ని మొట్టమొదటిసారి సందర్శించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించారని, 35 సంవత్సరాల తర్వాత మా గ్రామాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సందర్శించి గ్రామంలోని సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకోవడంతో ఆ గ్రామములోని ఆదివాసి గిరిజన ప్రజలందరూ ఆటపాటలతో గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం, కరెంటు బోరు మోటార్లు అందిస్తానని, పోడు భూముల పట్టాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి అందరికీ పోడు పట్టాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామస్తులు అందరూ కలిసి ఆయన్ని అభినందిస్తూ భూమి పూజలు, గిరిజన సంప్రదాయ ప్రకారం జరుపుకునే పండుగలలో పాల్గొన్న మొట్టమొదటి పీవో మీరేనని అలాగే గిరిజన సంస్క ృతిని ప్రాచుర్యం లోకి తీసుకురావడానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేసినందుకు గ్రామంలోని మహిళలు పిఓను ఘనంగా సన్మానించి, మా గ్రామస్తులంతా ఎంతో అదృష్టం చేసుకుంటే ఒక ఐఏఎస్ ఆఫీసర్ 35 సంవత్సరాల తర్వాత మా గ్రామానికి చేరుకొని మా సమస్యలు విని పరిష్కరించడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి,గ్రామ పెద్దలు మరియు గ్రామంలోని కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భూమా నాగేందర్ సేవలు మరువలేనివి



అన్నపురెడ్డిపల్లి / చంద్రుగొండ ప్రభాతవార్త :

ఈఎమ్ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ బదిలీపై వెళుతుండటంతో అన్నపురెడ్డిపల్లి 108 పైలెట్ పరంకుశం రాజ సిబ్బంది ఆయన్ని ఘనంగా సన్మానించి ఆయన సేవలు మరవలేనివి అని కొనియాడారు.అదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్ కి స్వాగతం పలుకుతూ ఆయనకు పుష్ప గుచ్చం అందించారు.108 అత్యవసర సేవలు 102 అమ్మ ఒడి 1962పశు సంచార వాహనాలు,పార్థివ వాహన సేవలు జిల్లాలో ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటున్నాయి అని 108 సిబ్బంది తరుపున మండల ప్రజలకు అన్నివేళలా ప్రజలకు అందుబాటులో పోగ్రాం మేనేజర్ శివకుమార్ ఆధ్వర్యంలో అందిస్తాము అని అన్నారు.




# చిరస్మరణీయుడు వంగాల బసవయ్య

- IIవ వర్ధంతి సభలో జమ్ముల

బోనకల్, ప్రభాతవార్త :



నిత్య స్మరణీయుడు వంగాల బసవయ్య అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి. కొనియాడారు. మోటామర్రి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షులు, సిపిఐ సీనియర్ నాయకులు వంగాల బసవయ్య పదకొండవ వర్ధంతి సభల సందర్భంగా ఆయన స్తూపానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ. వంగల బసవయ్య చిరస్మరణీయుడు అన్నారు. మోటమర్రి గ్రామ సర్పంచిగా, మోటమర్రి ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు గా, నీటి సహకార సంఘం అధ్యక్షులు గా మోటమర్రి గ్రామ ప్రజల అభివృద్ధికి బసవయ్య ఎంతో సేవ చేశాడనిఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోటామర్రి లిఫ్ట్ అధ్యక్షుడిగా ఉంటూ ప్రజలకు అనునిత్యం అందుబాటులోకి నీటి వస్తున్న కల్పించిన ఘనత వంగాల బసవయ్యదే అన్నారు. సహకార సంఘానికి నూతన భవనాన్ని నిర్మించడం కోసం ఆయన చేసిన కృషిమరువలేనిదన్నారు. గ్రామ అభివృద్ధి తో పాటు సిపిఐ ఎదుగుదలకు బసవయ్య అయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. జిల్లా,మండల నాయకులు, బసవయ్య కుటుంబ సభ్యులు అయన స్తూపం వద్ద నివాళులర్పించారు. నివాళులర్పించిన ,మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు ఎం.ఏ రహీం, మోటామర్రి సిపిఐ శాఖ కార్యదర్శి వంగల కృష్ణ, మండల నాయకులు బుర్రి నాగేశ్వరావు, నాయకులు వంగాల బ్రహ్మం, గుడిదే వెంకటేశ్వర్లు, వంగల నరేందర్,యువజన నాయకులు మరీదు నాగేశ్వరావు, మరీదు గోపి, వంగాల శివ తదితరులు ఉన్నారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితా పురం గ్రామానికి చెందిన ఆవు ల నాగేశ్వరరావు లింగమ్మ ల కుమారుడు సాయి సుక్క మ్మ, అదే విధంగా కొణిజర్ల మండ లం లింగగూడెం గ్రామానికి చెందిన మాదాసు కోటయ్య, నాగమణి ల కుమార్తె ల కు జరిగిన వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, మాజీ జడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ గురువారం పాల్గొని నూతన వధూవరుల కు అక్షింతలు వేసి నిండు నూరే ళ్ల పాటు చల్లగా, అనురాగ దాంపత్యంతో జీవించాలని,వి వాహం అనే శుభ కార్యక్రమం జీవితంలో ఒక మైలురాయి లాంటిదని, ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని మన సారా ఆశీర్వదించారు.ఈ సం దర్భంగా గ్రామస్తులు అడిగిన సమాచారం మేరకు ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, గత ఏప్రిల్ నెల నుండి రేషన్ షాపు లలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, అదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు త్వర లో మంజూరు చేయడం జరు గుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్ర మేనని, గత బిఆర్ఎస్ ప్రభు త్వం చేసిన తప్పిదాల కారణం గా ఎంత లోటు బడ్జెట్ ఉన్న ప్పటికీ, తీవ్ర నష్టం జరిగినప్ప టికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్కొక్కటి గా పథకాలు అమలు చేస్తున్నా రని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప థకాలు అమలు చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో మేకపో తుల మహేష్, బండి లక్ష్మీన ర్సు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్, దొడ్ల వెంకన్న ఆవుల నరసింహారావు, బాదా వత్ నాగరాజు,తొండల ముత్త య్య,అనంతుల శ్రీను, ఆవుల నగేష్, జంపాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖలోని కొందరు అధికారుల అవినీతిపై విజిలెన్స్ శాఖతో పాటు ఏసిబి దృష్టి...!

## అధిక సంఖ్యలో దొరికిపోతున్న భయపడని అవినీతి అధికారులు...! చురుకుగా పనిచేస్తున్న ఏసిబి.!



**వైరా, మే15, ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖలో అవినీతి రోజురోజుకి పెరిగిపోతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే క్రమంలో విజిలెన్స్, ఏసిపి అధికారులు దృష్టి సారిస్తున్నారు. కొద్దిరోజులుగా వరుసగా పత్రికల్లో అవినీతి ఆరరోపణలపై కథనాలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా అధికారులకు లక్షల్లో జీతాలు వస్తున్న అడ్డదారుల్లో సంపాదనే వారి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వాలు ఒకపక్క హెచ్చరిస్తున్న వారికి పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఏసిబి అధికారులు ఇటీవల వివిధ ప్రాంతాల్లో చేసిన దాడుల్లో పెద్ద పెద్ద అవినీతి తిమింగలాలు దొరికాయి. కోట్ల రూపాయలు అక్రమార్జన చేసిన అధికారులను ఏసిబి అధికారులు పట్టుకొని కటకటాల వెనక్కి పంపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువగా జరుగుతున్నాయి. ఎక్సైజ్‌శాఖ పైన వస్తున్న ఆరోపణలు దృష్టిలో పెట్టుకొని విజిలెన్స్ శాఖ, ఏసిబి అధికారులు వారిపై దృష్టి సారిస్తున్నారు. ఎవరైనా సమాచారం ఇస్తే ఏసిబి అధికార యంత్రాంగం అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. నిరంతరం దాడులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు జంకు లేకుండా అవినీతికి పాల్పడుతున్నారు. ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో అధికారులు దాడులు చేసిన క్రమంలో అవినీతి అధికారులు పట్టుబడుతున్నారు. ఇటీవల ప్రధాన శాఖలపై ఏసిబి అధికారులు పలు శాఖల్లో నిఘా కొనసాగిస్తున్నట్లు సమాచారం. అవినీతి అధిక స్థాయికి చేరింది అనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అవినీతి అధికార యంత్రాంగంపై ఏసిబి అధికారులు నిఘా కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఫిర్యాదులు చేస్తేనే ఏసిబి దాడులు జరుగుతాయి. లేకుంటే లేదు అనే అభిప్రాయం పోగొట్టాలని ఇకపై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన అవినీతి అధికారులపై కూడా దృష్టి పెట్టాలని ఏసిబి చూస్తున్నట్టు తెలుస్తుంది. ఫిర్యాదులు రాకున్న కూడా అవినీతి అధికారులపై దృష్టి పెడుతున్నారు.

### ఏసిబి అధికారులపై ప్రజలకి పెరిగిన నమ్మకం...!

ఏసిబి అధికారులపై ప్రజలకు రోజురోజుకి నమ్మకం పెరుగుతుంది. ఏసిబి అధికారులు ప్రతిరోజు విధులు నిర్వహించడం వలన అప్పుడే ప్రజల్లో నమ్మకం పెరిగి అవినీతి అధికారుల గుట్టురట్టవుతుందని ఏసిబి అధికారులు సమర్ధవంతంగా పనిచేయడం వలన ఏసిబిపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. ఇప్పటికైనా అవినీతి అధికారులు వారి బుద్ధి మార్చుకుంటారో లేదో చూడాలి.

# దళారులను ప్రోత్సహిస్తున్న బ్యాంకు అధికారి

## -రైతులను అడ్డంగా దోచుకుంటున్న వైనం



**ఇల్లందు టౌన్, మే 15, ప్రభాతవార్త:** రైతు కష్టపడి పంట పండిస్తేనే మన నోట్లోకి ఐదు వేళ్ళు పోతాయి.. అలాంటి రైతుకు కష్టమొస్తే ఆదుకోవాల్సిన వారే ఇబ్బందులు గురి చేస్తే ఇక ఎవరికి చెప్పుకోవాలి.. పంట పెట్టుబడికి అవసరమైన రుణాలను అందించాల్సిన బ్యాంక్ అధికారులే కంచె చేనును మేసిన విధంగా తయారైతే ఏమనుకోవాలి.. నేరుగా వాళ్లే దళారులను పెట్టుకొని అక్రమ మార్గం పడితే ఎలా.. పట్టణంలోని ఓ బ్యాంకులో అధికారిగా పనిచేస్తు దళారితో వ్యవహారం నడిపిస్తున్న విషయం ఇప్పుడు సంచలనంగా మారింది. రైతులకు రుణాలు కావాలంటే ముందుగా దళారిని కలవాల్సిందే. లేకుంటే రైతు ఫైల్ ముందుకు కదలదు. అతనికి రుణం మంజూరి కాదు. భూమి పత్రాలు తనఖా పెట్టుకొని రుణాలు ఇవ్వాలని బ్యాంకు యాజన్యం కోట్ల రూపాయలు అందుబాటులో ఉంచుతున్నది. మీకు రుణాలు కావాలంటే తనను కలవాలని ఇక ఆ దళారి రైతులకు ఆశ చూపి లంచాలకు తెరలేపాడు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ పెట్టుబడి అవసరాల కోసం రైతులు ఆ దళారిని ఆశ్రయించక తప్పని పరిస్థితి. పంట పెట్టుబడిలేక సతమతమవుతున్న రైతుల బలహీనతను ఆసరా చేసుకొని అక్రమ మార్గంలో అవినీతికి పాల్పడుతున్నాడీ దళారి. ఒక్కో రైతునుండి ఏకంగా రూ.50,000ల వరకు దండుకున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరోవైపు రైతులను ఆదుకోవాల్సిన బ్యాంకులు దళారుల చేతిలో బందీలు మారుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దళారులకు డబ్బులు ముట్టజెప్పుకుంటే ఆ రైతు ఫైల్ తిరస్కరణకు గురవుతున్నదని ఆవేదన చెందుతున్నారు.

### -ఇతర బ్యాంకుల్లో ఖాతాలు ముపిస్తూ దందా


రైతుల అవసరాలను ఆసరా చేసుకొని ఇతర బ్యాంకులో ఉన్న రుణాలను తామే చెల్లించి మా వద్ద రుణాలు ఇస్తామని కొత్త దందాకు తెరలేపారు. ఇతర బ్యాంకులోని రైతుల ఖాతాలను ముపిస్తూ ఒక్కో ఎకరానికి రూ.1,50,000ల వరకు రుణాలు ఇస్తున్నారు. ఈ బ్యాంకులో రుణమాఫీ ప్రయో జనాలు వర్తించకపోవడంతో రానున్న రోజుల్లో తీవ్రంగా నష్టపోనున్నారు. ఇక వీరిచ్చే రుణాలు సకాలంలో చెల్లించకపోతే వడ్డీలు, నోటీసులు, పెనాల్టీలు రైతులే భరించాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా బ్యాంకుల్లో జరుగుతున్న దళారి వ్యవస్థపై ఉక్కుపాదం మోపాలని ఉన్నతాధికారులను రైతులు వేడుకుంటున్నారు.

# హరితహారానికే.... ప్రాణ హాని..?

## -ప్రభుత్వ లక్ష్యానికి అధికారుల పర్యవేక్షణ కరువు...!



**కొణిజర్ల మే15 ప్రభాత వార్త:** పచ్చని చెట్లు ప్రగతికి మేలు.. వృక్షో రక్షతి రక్షితః.. అనే సత్య నానుడి గమనంలో.. ప్రపంచ జీవకోటి మనుగడకు ప్రాణవాయువునిచ్చి ప్రాణదాతలుగా నిలుస్తూ.. కాలుష్యాన్ని అరికడుతూ, ప్రధాన ఆవాసయోగ్యంగా మారుతున్న పచ్చని చెట్లను కొందరు వారి వారి స్వలాభపేక్ష కోసం చెట్లను నరుకుతూ, కాలుస్తూ, విధ్వంసం సృష్టిస్తూ తాను అదే చెట్ల నుండి వచ్చే గాలిని ఒక్క నిమిషం పీల్చకుండా బ్రతకలేడనే సంగతి తెలిసి కూడా వాటిని నరికి ప్రాణ సంకటంగా మారుతూ, తనతో పాటు సమస్త జీవులకు హాని తలపెడుతున్నాడు నేటి మానవుడు. ఇటు ప్రభుత్వం అటవీ విస్తీర్ణాన్ని పెంచి కాలుష్యాన్ని తగ్గించాలనే ప్రధాన లక్ష్యంతో వేల కోట్లు వెచ్చించి హరితహారం పేరుతో గ్రామాలు, పట్టణాలు ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటించి వాటిని పెంచే భాద్యతను ఆయా గ్రామ పంచాయతీలకు అప్పగించిగా, అధికార పర్యవేక్షకులు మాత్రం మొక్కలు నాటించి చేతులు దులుపుకుని వాటిపై పర్య వేక్షణ మరవడంతో హరిత హారానికే ప్రాణహాని తలపెట్టినట్లుంది నేటి కొణిజర్ల మండలంలో గల గ్రామాల్లో హరితహారం మొక్కల పరిస్థితి. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలో గల తనికెళ్ళ అమ్మపాలెం, చిన్నగోపతి ప్రధాన రహదారి మార్గానికి ఆనుకోని ఉన్న పంట పొలాల రైతులు తమ ఎండిన మొక్కజొన్న దంటుకు, చెత్తకు నిప్పు పెట్టడంతో, ఆ కాస్త నిప్పు క్రమంగా వ్యాపించి రోడ్డువెంబడి ఉన్న హరితహారం మొక్కలకు అంటుకొని కాలిపోయినాయి. అటుగా వెళుతున్న ప్రయాణికులు స్వచ్ఛమైన గాలితో పాటు నీడ నిచ్చే మొక్కలకు నిప్పు అంటుకొని కాలిపోతుండడం చూసి కొండనాలూకకి మందేస్తే ఉండనాలూక ఊడినట్లుందని రైతులు చేస్తున్న




పనిపై పెదవి విరుస్తూ.. హరితహారం తెలంగాణకు మణిహారం అనే పేరుతో కోట్ల రూపాయలు వెచ్చించిన ప్రభుత్వ లక్ష్యంపై పర్యవేక్షణ చేయవలసిన భాద్యత గ్రామ పంచాయతీల అధికారులుపై ఉన్నా, వారు తమ భాద్యతను మరిచి గాలికి వదిలేయడం వల్లే నేడు ప్రపంచానికి ప్రాణవాయునిచ్చే పచ్చని చెట్లు కాలిపోతున్నాయని వాపోతూ.. రైతులు కూడా తమ తమ పొలాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవాలనుకుంటే అట్టి కాల్చే ప్రక్రియ పూర్తయ్యే వరకు అక్కడే ఉండి మిగతా పంట పొలాలు, చెట్లకు హాని కలుగకుండా చూసుకోవాల్సిన భాద్యత రైతులపై కూడా ఉండాలని, ఇట్టి సమస్యపై అధికారులు స్పందించి, పచ్చని మొక్కలకు నష్టం వాటిల్లకుండా పర్యవేక్షణ చేపట్టేలా చర్యలు తీసుకొని, గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించి, స్వచ్ఛమైన పచ్చని పల్లెలుగా గ్రామాలను తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# గోదావరిఖనిలో సింగరేణి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

## - 100 కంపెనీలు ... 3 వేల ఉద్యోగ అవకాశాలు
## - నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: సీఎండీ ఎన్. బలరామ్



**కొత్తగూడెం, మే 15 - ప్రభాతవార్త:** సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రామగుండం 1 ఏరియా గోదావరిఖని లో వచ్చే ఆదివారం (మే 18) న సింగరేణి ఆధ్వర్యంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ ప్రాంతానికి చెందిన సుమారు 100 ప్రైవేటు సంస్థలలో వివిధ విభాగాల్లో 3 వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసం ప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటోందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనిని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి జాబ్ మేళాలు ఇకపై ఇతర ఏరియాలలో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థలో ఉద్యోగ నియామకాలతో పాటు, నిరుద్యోగ యువత అందరికీ ఏదో ఒక ఉపాధి లేదా ఉద్యోగం కల్పించడం కోసం ఈ తరహా కార్యక్రమాలను సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా చేపడుతుందని , ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థ సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఇప్పటికే మందమర్రి, రామగుండం1, భూపాలపల్లి ఏరియాలలో ప్రారంభించామని ఇతర ఏరియాలలో కూడా త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు వీలుగా జాబ్ మేళాలను కూడా ఏర్పాటు చేయిస్తున్నట్లు వివరించారు.

# సింగరేణి నుండి 5 లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు ఎన్ఎస్పిసిఎల్ ఒప్పందం

**కొత్తగూడెం, మే 15 - ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ నుండి ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదు లక్షల టన్నుల బొగ్గు సరఫరాకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దుర్గాపూర్ లో ఉన్న ఎన్ఎస్పిసిఎల్ గురువారం ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డీఎం సుభాని సమక్షంలో సింగరేణి జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్ వి. రాజశేఖర్ రావు, ఎన్ఎస్పిసిఎల్ సీఈవో దివాకర్ కౌశల్, జనరల్ మేనేజర్లు నీల్ కమల్, పలాష్‌లు అగ్రిమెంట్ పై సంతకాలు చేసారు. ప్రముఖ జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థ ఆయన ఎన్టీపీసీ, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా ఏర్పాటు చేసుకున్న జాయింట్ వెంచర్ కంపెనీ ఎన్ఎస్పిసిఎల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో దుర్గాపూర్ వద్ద ఏర్పాటు చేసిన థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఈ బొగ్గును సరఫరా చేయనున్నారు. సింగరేణి సంస్థ నాణ్యత గల బొగ్గును తగిన పరిమాణంలో సకాలంలో అందజేస్తుందని, కనుక తాము ఈ కంపెనీ నుండి బొగ్గు కొనడానికి ముందుకు వచ్చామని ఎన్ఎస్పిసిఎల్ అధికారులు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్లు శ్రీనివాసరాజు, సురేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గోవుల రక్షణ అధికార పార్టీ తరుపున ఉద్యమిద్దాం

## -కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వినోద్



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** గోవుల రక్షణకు అధికార పార్టీ తరుపున ఉద్యమిద్దామని కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల యువజన నాయకుడు కలిగినిడి వినోద్‌కుమార్ అన్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఉన్న పట్టణంలో అక్రమంగా గోవులు ఖబేళాలకు భద్రాచలం మీదుగా తరలి వెళ్ళడం బాధాకరమని వాపోయారు. ఈ విషయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పొదెం వీరయ్య దృష్టికి తీసుకుని వెళ్ళామని, సానుకూలంగా స్పందించిన పొదెం వీరయ్య గోవుల రక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారని అన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి**
**-ప్రతి వారం ఆయిల్ పామ్ ఫీల్డ్ విజిట్**
**-అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మే 15, ప్రభాత వార్త :**
ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను, కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుందని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్ తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.






## ఎంపీడీవో కు సమ్మె నోటీసు

**రఘునాథపాలెం మే 15 ప్రభాత వార్త :**



20వ తారీకు దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో గ్రామపంచాయతీ సిబ్బంది కూడా పాల్గొంటారని ,గురు వారం ఎంపీడీవో కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది . ప్రతిరోజు ఎండాకాలం సందర్భంగా ఒక పూట ఉదయం 6 గంటల నుండి. మధ్యాహ్నం 12 గంటల వరకు సిబ్బంది పని చేయాలని ప్రభుత్వం ఇచ్చిన జీవో కాఫీ ని ఎంపీడీవో గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిట్టల మల్లయ్య జిల్లా నాయకులు రాందాస్, మంగీలాల్ , రాజగోపాల్ మండల నాయకులు లింగయ్య, రాము , సీతారాములు, శ్రీను, ఉపేందర్, వీరయ్య, నరేష్ , విజయలక్ష్మి, నరేష్ , బిక్షం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 18న నెల నెలా వెన్నెల

**ఖమ్మం కల్చరల్ మే 15 ప్రభాత వార్త:**
ఖమ్మం భక్త రాందాసు కళాక్షేత్రంలో ఈనెల 18వ తేదీ ఆదివారం సాయంకాలం 6 గంటలకు 94వ నెల నెలా.. వెన్నెల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కే దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, వేముల సదానంద్, నామ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల కార్యక్రమాలలో భాగంగా బి వి కే క్రియేషన్స్ కాకినాడ వారి "తితిక్ష" నాటిక ప్రదర్శన ఉంటుందని మరియు స్థానిక కళాకారుల కళారూపాలు ఉంటాయని ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిధులుగా ప్రముఖ న్యాయవాది జాబిశెట్టి పాపారావు,ప్రముఖ వ్యాపారులు వంగవీటి నవీన్, ప్రముఖ న్యాయవాది కొండపల్లి జగన్ మోహన్ రావు తదితరులు హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమానికి ఖమ్మం ప్రముఖులు, ప్రేక్షకులు, కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

# అక్రమ వ్యాపారుల ఇండ్లలో విస్తృత తనిఖీలు

**ఏకకాలంలో 8 ప్రాంతాల్లో దాడులు**
**అనధికార చిట్స్ ఫైనాన్స్ వ్యాపారుల గుర్తింపు**
**గిరిగిరి పేరిట అధిక వడ్డీ వసూలుఆరుగురు పై కేసు**

**క్రైమ్ ఖమ్మం మే 15 ప్రభాతవార్త:**
జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు గురువారం అక్రమ వ్యాపారం ఇండ్లలో విస్తృత తనిఖీలు నిర్వహించారు, ఖమ్మం సబ్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వి రమణమూర్తి పర్యవేక్షణలో ముమ్మర దాడులు సోదాలు చేయడం జరిగింది, అక్రమంగా ఫైనాన్స్ చిట్స్ గిరి గిరి వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కొరడా దులిపించారు, ఈ సందర్భంగా 62 బ్యాంకు కాళీ చెక్కులు ,52 ప్రామిసరీ నోట్లు, 12 చిట్ ఫండ్ నీ ర్వాకుల నుండి స్వాధీనం చేస్తున్నారు, నిబంధన విరుద్ధంగా ఇలాంటి వ్యాపారాలు నిర్వహిస్తున్న ఆరుగురు పై కేసులు నమోదు చేశారు, ఏకకాలంలో నగరంలోని పాకబండ బజార్, టీఎన్జీవో కాలనీ, వేణుగోపాల్ నగర్, పంపింగ్ వెల్ రోడ్డు, గాంధీనగరం ,అల్లిపురం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాల్లో తనిఖీలు చేశారు, లక్షల విలువ చేసి వివిధ రకాల 156రకాల చెక్కులు ఫ్రాన్స్ ఉన్నట్లు చిట్ఫండ్ బుక్కులు లభ్యమయ్యాయి, గత కొంతకాలంగా నగరంలో అక్రమంగా చీట్ నిర్వాహకులు కస్టమర్ల నుండి సేకరించిన డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు గురిచేయడం దౌర్జన్యాలకు సైతం పాల్పడుతున్న నేపథ్యంలో ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు అక్రమాలను గుర్తించడంజరిగింది, ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు ఖమ్మం, ఖానాపూర్ర హవేలీ, టూ టౌన్, రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లో కేసును నమోదు చేసినట్లు సబ్ డివిజన్ అధికారి రమణమూర్తి తెలిపారు, రాబోవు రోజుల్లో ఎవరైనా ప్రజలను ఆసరాగా చేసుకొని గిరి గిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే నేరుగా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## చెరుకూరి వెంకటయ్య దశదినకర్మకు హాజరైన మార్కెట్ చైర్మన్

**రఘునాథపాలెం మే 15 ప్రభాత వార్త**
రఘునాథపాలెం మండలం కోయచిలుక గ్రామం మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణ తండ్రి చెరుకూరి వెంకటయ్య దశ దిన కర్మకు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యర్లగర్ల హనుమంతరావు,మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు,సీనియర్ లీడర్ కిలారు వెంకట రమణ, మాజీ జడ్పీటీసీ మరియు మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, సిపిఎమ్ మహిళా నాయకురాలు జి శ్రీదేవి, ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, రఘునాథ పాలెం సొసైటీ చైర్మన్ తాతా రఘురామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెంటాల ప్రసాద్, కోయచిలుక గ్రామ శాఖ అధ్యక్షుడు మాదంశెట్టి హనుమంతరావు, మేళ్లచెరువు సీతారాములు, నాంపల్లి శంకరయ్య, ఆళ్ల శ్రీనివాస రెడ్డి, మాదంశెట్టి సాయి కుమార్ తదితరులు.. అనంతరం వారి కుమారుడు కోయచిలుక గ్రామ మాజీ వైస్ చైర్మన్ చెరుకూరి పూర్ణచంద్రరావుకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేయటం జరిగింది.



## వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయానికి విరాళం



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని గోల్డ్స్మిత్ కాలనీలో గల గోవిందమాంబ సమేత శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ నిమిత్తము 15 సంవత్సరాల క్రితం రూ.25,000వేల విరాళంగా సమకూరింది. విశాఖపట్నం వాసి(ఉభయ రాష్ట్రాల విశ్వబ్రాహ్మణ సంఘం) మాజీ కార్యదర్శి గోడి నరసింహ చారి, విజయలక్ష్మి (ప్రస్తుత విశాఖపట్నం 38వ వార్డు కార్పొరేటర్)దంపతులు ఆలయానికి విచ్చేసిన సందర్భంలో దంపతుల పేరు మీద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతనం ప్రధానార్చకులు ఆలయ కమిటీ అధ్యక్షులు అనుగోజు నాగభూషణం , కోశాధికారి ఆలేటి నాగేశ్వర చారి, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహాచారి, గౌరవ అధ్యక్షులు రామోజు రాముడు, గోడి నరసింహ చారి, విజయలక్ష్మి దంపతులకు స్వామివారి శేష వస్త్రా లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాత గోడి నరసింహ చారి మాట్లాడుతూ ... మునుముందు జరగబోయే ఆలయ అభివృద్ధి నిమిత్తం మరో రూ.25,000 వేల విరాళంగా అందిస్తామని కమిటీ సభ్యులకు తెలియజేశారు.

## పంచాయితీ ఈవోకు సన్మానం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి అభిషేకం అర్చన జరిపారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస రావు జన్మదిన సందర్భంగా ఆయన ఆలయానికి విచ్చేశారు. అర్చకులు వారి పేరున గోత్రనామాలతో అర్చన జరిపి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ శ్రీనివాసరావుకు శాలువాతో సన్మానించారు.బాబా వారి చిత్రపటం అందించారు. వీరితో పాటు ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు, సభ్యులు చారు గుళ్ళ సుబ్రహ్మణ్యం, అర్చకులు ఆకెళ్ళ శ్రీరామ్ శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నిరకాల పెండింగ్ పనులు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

**- పినపాక నియోజకవర్గ ఆర్అండ్‌బీ, ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మే15 ః



పినపాక నియోజకవర్గంలోని అన్నిరకాల పెండింగ్ పనులు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెలేనయ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో పినపాక నియోజకవర్గ ఆర్అండ్‌బీ, ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వర్షాకాలంలోపే పనులన్నీ పూర్తికావాలని, కొత్త అభివృద్ధి పనులకు ప్రతిపాధనలు తయారుచేసి అందజేయాలన్నారు. అన్నిరకాల పనులు నాణ్యతతో ఉండేలా నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ డీఈ సతీష్, ఐటీడీఏ డీఈ మధుకర్, రాజు, ఏఈలు ఐవీఎన్.ప్రసాద్, శ్రీకాంత్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

లక్ష్మీదేవిపల్లి, మే 15 - ప్రభాతవార్త:



రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ, జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతములలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తున్న సందర్భంగా కొత్తగూడెంలో గల రామచంద్ర డిగ్రీ కాలేజీలో రైఫిల్ షూటింగ్, హాకీ సమ్మర్ క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. జిల్లా యువజన క్రీడల అదికారి యం.పరంధామ రెడ్డిలో కృూస్యూ సందర్శించటం జరిగినది. రైఫిల్ షూటింగ్ సుమరుగా 60 మంది, హాకీ లో 40 మంది, చెస్‌లో సుమారుగా 15 మంది క్రీడాకారులు సమ్మర్ క్యాంప్‌ను వినియోగించుకుంటున్నందుకు రైఫిల్ షూటింగ్ కోచ్ యం.డి. అబ్దుల్ నబి, హాకీ కోచ్ ఇమామ్, చెస్ కోచ్, బిస్వజిత్ కృష్ణలను అబినందించటం జరిగినది. క్రీడాకారులు ఈ సమ్మర్ క్యాంప్‌లో చేరటం వలన మంచి క్రీడాకారులుగా ఎదగటానికి అవకాశాలున్నాయని సమ్మర్ తరువాత కుడా క్రీడలు ఆడుతూ, నిరంతర సాధన ద్వారా జిల్లాకి, రాష్ట్రంకి మంచి పేరు తెచ్చిన క్రీడాకారులు అవుతారు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి యం.పరంధామ రెడ్డిపాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, మే15 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గుర్తింపు సంఘంతో గురువారం స్ట్రక్చర్ సమావేశాన్ని స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్‌హాలు నందు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియాలోని కార్మికుల సమస్యలపై గుర్తింపు సంఘం ప్రతినిధులతో చర్చించారు. గుర్తింపు సంఘం సమావేశంలో తీసుకొచ్చిన సమస్యలను ఆయా విభాగాల అధికారులు పరిష్కరించాలని ఏరియా జీఎం ఆదేశించినట్లు డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు లక్ష్మీపతిగౌడ్, డి.వెంకటేశ్వర్లు, డి.శ్యాంసుందర్, ఆర్.శ్రీనివాస్, కె.వెంకట్రావు, డాక్టర్ మేరీకుమారి, మధన్‌నాయక్, వెంకటరామారావు, మధుసూదన్, శోభన్‌బాబు, శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, సురేష్, గుర్తింపు సంఘం నాయకులు వై.రాంగోపాల్, రామనర్సయ్య, మేకల ఈశ్వర్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాశ్రేయస్సే ప్రజాప్రభుత్వ ధ్యేయం

**- మణుగూరులో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, మే15 ః



ప్రజాశ్రేయస్సే ప్రజాప్రభుత్వ ధ్యేయమని, మహిళల అభివృద్ధికి ప్రజాప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మణుగూరు మండలానికి చెందిన 55మంది లబ్ధిదారులకు రూ.55,06,300 విలువగల కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, సతీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**- వాహనాల వేలంలో ఆదాయం రూ.2,35,500లు**

మణుగూరు, ప్రభాతవార్త, మే15 ః

మణుగూరు ప్రొహెబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు గంజాయి, నాటుసారా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు గురువారం బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో 10 వాహనాలకు గాను 8 వాహనాలు వేలంలో విక్రయించగా రూ. 2,35,500లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిటన్లు, జిల్లా ఎక్సైజ్ అధికారి జానయ్య ఆధ్వర్యంలో వేలం నిర్వహించినట్లు మణుగూరు ఎక్సైజ్‌శాఖ సీఐ ఆర్.రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.






## ఓల్డ్ ఐరన్ షాపులో సింగరేణి సెక్యూరిటీ దాడులు

మణుగూరు, ప్రభాతవార్త, మే15 ః




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం మణుగూరు మండల కేంద్రంలోని పాత ఇనుప దుకాణాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా సాయి గణేష్ ఓల్డ్ ఐరన్ షాపులో సింగరేణి సంస్థకు చెందిన సుమారు 400 కేజీల ఐరన్ రాడ్స్ పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. మణుగూరు పోలీస్‌లకు సమాచారం ఇచ్చి పట్టుకున్న ఐరన్ రాడ్స్‌ను స్థానిక సెక్యూరిటీ ఆఫీస్‌కు తరలించినట్లు తెలిపారు.

## ఈనెల 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్అహ్మద్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 15 ః



ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్అహ్మద్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో జరిగిన ఏరియా కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల రక్షణ, కాంట్రాక్టు కార్మికుల వేతనపెంపు కోసం ఈ నెల 20న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో సింగరేణి కార్మికలు బాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అన్ని మైన్స్, డిపార్టుమెంట్స్‌లో అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుదించి 50 కోట్ల మంది కార్మికులకు ద్రోహం తలపెట్టిందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, దేశంలో మతవిద్వేశాలు రెచ్చగొడుతుందని అన్నింటికి వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రికసమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో సింగరేణి కార్మికులతో పాటు అన్నివర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్‌కోడ్‌లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు జి.నాగేశ్వరరావు, కొడిపెల్లి శ్రీలత, అంగోత్ మంగీలాల్, శ్రీనివాస్, రమేష్, రకీబ్, రామకృష్ణ, సంజీవ్‌కుమార్, సయ్యద్ షబ్బీర్, టి. సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే సంస్థ లక్ష్యం

- ఖర్చుకు వెనుకాడకుండా నాణ్యమైన వైద్యం
- అన్ని రకాల స్పెషలిస్టు వైద్యుల నియామకం
- కొత్తగూడెం కార్పోరేట్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ
- సింగరేణి సీఎండీ బలరాం



**కొత్తగూడెం, మే 15 – ప్రభాతవార్త:**

సింగరేణి ప్రధాన ఆసుపత్రిని గురువారము సాయంత్రం సింగరేణి సంస్థ చైర్మన్అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ గారు... ప్రధాన ఆసుపత్రిలోని అత్యవసర వార్డు తో పాటు అన్ని వార్డులను మరియు ఆసుపత్రిలో ఉద్యోగులకు వైద్య సేవలు అంధించే అన్ని విభాగాల ను, ఫార్మసీ ని తనిఖీ చేశారు. ఫార్మసీ లో లభ్యమయ్యే మందుల వివరాలను ఫార్మసిస్ట్ లను, వార్డులలో గల



రోగుల వివరాలను సంబంధిత డాక్టర్లను మరియు నర్సులను అడిగి తెలుసుకొని రోగులతో వారి వారి అనారోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి లో వేచి ఉన్న కొందరు ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యుల ద్వారా ఆసుపత్రి లో అందుతున్న సేవల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా చికిత్స నిమిత్తమై వేచి ఉన్న మరి కొందరిని సందర్శించారు.

ఈ సంధర్భముగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ మాట్లాడుతూ... సింగరేణి సింగరేణి సంస్థ కార్మికుల మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం మరియు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం, పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. అందులో భాగముగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరించామని, అంతర్గత మెడికల్ ఆఫీసర్స్ ఇటీవల స్టడీ లీవ్ పై స్పెషలిస్ట్ కోర్స్ పూర్తి చేసుకొని వచ్చారని, అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా మరికొంత మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకోబోతున్నాం అని, ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే దిశగా తీసుకున్న చర్యలలో భాగముగా ప్రాధమికముగా ఈ మద్య కీళ్ల మార్పిడి ఆపరేషన్లను మన ఆసుపత్రులలోనే కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. అతి త్వరలో సింగరేణి సంస్థ హైద్రాబాద్ నందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించటానికి ఏర్పాట్లను చేస్తున్నామని, అని తెలిపారు.

అదే విధముగా రోగులకు కావలసిన అన్నీ మందులను అందుబాటులో ఉండేలా చూడాలని, ఉద్యోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ గారికి సలహాలను సూచించారు. అత్యవసర వార్డు ను ఈఆర్( ఎమర్జెన్సీ రెస్పాన్స్ డిపార్ట్మెంట్) గా మార్చి లైఫ్ సేవింగ్ ప్రొసెడ్యుర్ అందేలా చూసి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏసిఎంఓలు ఎం.ఉష, సునీలా, సీనియర్ పిఒ మండల శ్రీనివాస్, అన్ని స్పెషలైజేషన్ల డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇందిరమ్మ ఇళ్ల పై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

- సీనియర్ నేత పొలంపల్లి మాజీ సర్పంచ్

**కారేపల్లి మే 15 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ బద్రు నాయక్ అన్నారు. మండల పరిధిలోని పోలంపల్లి గ్రామంలో గురువారం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబల్ బెడ్ రూములు ఇస్తామన్న ప్రభుత్వం కొన్ని గ్రామాలకి పరిమితం చేశారన్నారు. అయితే ఒక్కొక్క గృహము నుండి 50 నుంచి 80 వేల రూపాయలు వసూలు చేసి డబల్ బెడ్ రూమ్లు ఇల్లు మంజూరు చేసి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ నాయకులదని ఆరోపించారు. 10 సంవత్సరాల కాలంలో మండలానికి 20 ,30 ఇల్లు మాత్రమే మంజూరు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే అర్హత ఏమాత్రం లేదని అన్నారు. వికలాంగులకు ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అర్హులు అనర్హులు వారే గుర్తిస్తున్నారని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కేవలం వారి పేర్లను మాత్రమే సూచిస్తున్నారని అన్నారు. . బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులు అభివృద్ధి చెందుటకు దళిత బంధు పథకం వర్తింప చేస్తామని తెలుపుతూ ఒక్కొక్కరి దగ్గర నుండి మూడు మూడు లక్షలు వసూలు చేసుకున్న ఘనత బిఆర్ఎస్ నాయకులదని ఎద్దేవా చేశారు.

# ఏరియాను సందర్శించిన డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్) అధికారి

**కొత్తగూడెం, మే 15 – ప్రభాతవార్త:**

డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్), మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్, క్లైమెట్ చేంజ్, చెన్నై అధికారి డాక్టర్ వి. జార్జ్ జెన్నర్ బృందంతో కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారిని కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు.అనంతరం పద్మావతి ఖని ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్ ఇరువురు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా మైన్ నందు బొగ్గు ఉత్పత్తి, రవాణాకు సంబంధించిన వివరాలను వివరించారు. అలాగే మైన్ నందు బొగ్గు ఉత్పత్తికి వినియోగిస్తున్న కంటిన్యూస్ మైనర్, ఎల్.హెచ్.డి యంత్రాల పనితీరును వివరించారు. తదుపరి వారు అండర్ గ్రౌండ్ మైన్ నందు దిగి మ్యాన్ రైటింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ లోని పంపింగ్ స్టేషన్, సబ్ స్టేషన్, కంటిన్యూస్ మైనర్ పని స్థలాలను సంబంధిత అధికారులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ డైరక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్(సెంట్రల్), మేనిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్ మరియు క్లైమెట్ చేంజ్, చెన్నైతో పాటు డాక్టర్ జి.త్రినాధ్ కుమార్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ (సెంట్రల్) , ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, హైద్రాబాద్, ఎన్విరాన్మెంట్ అడ్వైసర్ ఫారెస్ట్రీ ఎం.సి.పార్గిన్, ఐఎఫ్ఎస్( రిటైర్డ్ పిసిసిఎఫ్), వరంగల్ సర్కిల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డి.భీమా నాయక్, ఐఎఫ్ఎస్, ఖమ్మం జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సిద్దార్ధ విక్రమ్ సింగ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కొత్తగూడెం యు.కోటేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు, జిఎం (ఎస్టేట్స్) ఎన్. రాధకృష్ణ, ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, ఫారెస్ట్ ఆఫీసర్ హరినారాయణ, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, పద్మావతి ఖని సంక్షేమ అధికారి షకీల్, సర్వే ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# అగ్రిగోల్డ్ సంస్థ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి..

## - అగ్రిగోల్డ్ వెంచర్‌ను అగ్రిగోల్డ్ బాధితులతో సందర్శించిన యర్ర బాబు

## - కంచ చేను మేసినట్లు కాపలాదారులే కాచేశారు

## - తెర వెనక ప్రముఖులపై విచారణ జరపాలి

## - కప్పలబందం వెంచర్‌లో కోట్ల విలువచేసే టేకు చెట్లను వెలికి తీయాలి



**కల్లూరు, మే 15, ప్రభాతవార్త:** అగ్రిగోల్డ్ సంస్థ బాధితులకు ప్రభుత్వమే న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర బాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన అగ్రిగోల్డ్ వెంచర్ ను అగ్రిగోల్డ్ బాధితుల తో సందర్శించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో యర్ర బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అగ్రిగోల్డ్ బాధితుల కు న్యాయం చేయాలని , ఖమ్మం జిల్లా లోని కల్లూరు మండలం కప్పల బంధం వద్ద అగ్రిగోల్డ్ 290 ఎకరాల వెంచర్ ను సందర్శించి 2014 లో అగ్రిగోల్డ్ కంపెనీ మూత పడిన దెగ్గర నుండి ఈరోజు వరకు అగ్రిగోల్డ్ వెంచర్ల ఆక్రమణ కు గురి అయ్యి అపరిచితులు ఈ వెంచర్ లో ఇతర పంటలు పండించు కుంటున్నారు అని అన్నారు. ప్రభుత్వం ఈ వెంచర్లను జప్తు చేసి బాధితుల కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్లు చేస్తే ఎక్కువ లాభాలు వుంటాయని నమ్మించి, డిపాజిట్లు పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయలు వసూలు చేసి పలు కంపెనీలను ప్రారంభించారని, ఆ డబ్బులతో స్థలాలు, రిసార్ట్స్ నిర్మించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వాల్సి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం చేతులు ఎత్తి వేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నదని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంతమంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు ఐదు వందల కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి పది సంవత్సరాలు గడిచినా బాధితులకు న్యాయం జరగలేదని, ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో అగ్రిగోల్డ్ సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆదిశగా నేటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని అన్నారు. వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కార్యదర్శి ఊరుకోండ రాజు, మైలవరపు లక్ష్మి, కట్ల సతీష్, ప్రకాష్, రాజు,రాజకుమారి, కొప్పుల పామణరావు, సైదులు, బి మురళి, పుష్ప, జాను, రవి, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చువారిగూడెంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**అశ్వారావుపేట అర్బన్, మే 15 ప్రభాతవార్త:**



మండలంలోని బచ్చువారిగూడెం గ్రామంలో రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతు దగ్గరకే తాము వచ్చి వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకోడం చాలా హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలోని 6 ముఖ్యాంశాలను శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకి తెలియచేసారు. రైతు తన ధర తాను నిర్ణయించాలంటే ఒక్క వ్యవసాయం మీదనే ఆధారపడితే చాలదని విలువ ఆధారిత ఉత్పత్తులను కూడా తాయారు చేయాలని డాక్టర్ కృష్ణ తేజ అభిప్రాయపడ్డారు. పొలం లో ఉన్న ప్రతి కీటకం మనకి హాని కలిగించేది కాదని మిత్ర పురుగులు కూడా ఉంటాయని కాబట్టి రైతులు రసాయనాలు పిచికారీ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని డాక్టర్ టి పావని ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ పావని, డాక్టర్ కృష్ణ తేజ, వ్యవసాయ అధికారి శివ రామ్ ప్రసాద్, హార్టికల్చర్ అధికారి వేణు మాధవ్, వ్యవసాయ విస్తరణాధికారులు రవీందర్, సతీష్, షకీరా భాను, పంచాయతీ సెక్రటరీ మెహరాజ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జారెను కలిసిన జూనియర్ కళాశాల పిడిలు

**దమ్మపేట, మే 15 ప్రభాతవార్త:**



తెలంగాణ మోడల్ స్కూల్స్, జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ (పిడి)లు హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణను గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. వేతన వివక్ష, ఉద్యోగ భద్రత లోపం, పదోన్నతుల లోపం, పని ఒత్తిడి వంటి కీలక అంశాలను జారెకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రతీ విభాగం కీలకమైందన్నారు. ఫిజికల్ డైరెక్టర్‌లకు న్యాయం జరిగేలా తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, చంద్రయ్య, కె శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న సోయం వీరభద్రం

**దమ్మపేట, మే 15 ప్రభాతవార్త:**



దమ్మపేట మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం గురువారం పర్యటించి పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని వెంకటాద్రిగూడెంలో బీరవెల్లి వారి పరిశుద్ధ వివాహంలో పాల్గొని మనోహర్ హర్షిత దంపతులను ఆశీర్వదించారు. మొద్దులగూడెంలో షేక్ నాగుల్‌మీరా కుమార్తె వివాహ వేడుకలో, తాటి సుబ్బన్నగూడెంలో తాటి వెంకటేశ్వరరావు కుమార్తె జ్యోతి వివాహ వేడుకలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, బుల్లిబాబు, కోర్స వెంకటేష్, పాకనాటి శ్రీను, గుండి లాలు, నాగుల్‌మీర తదితరులు పాల్గొన్నారు.

# మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**అశ్వారావుపేట రూరల్, మే 15 ప్రభాతవార్త:**




మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం అశ్వారావుపేట మండలంలోని అన్ని పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు సమావేశమై మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలు మరింత దూకుడుగా అమలు చేస్తుందని అన్నారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4కోడ్‌లను తెచ్చిందన్నారు. 202526 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని, సామాజిక సంక్షేమాలకి కోతలు పెట్టిందని, సామాన్యులపై బారాలు మోపిందన్నారు. ఈ సమస్యలు మరింత తీవ్ర రూపం దాల్చి ఆర్థిక విధానాలను విచక్షణ రహితంగా అమలు చేస్తుందని, ఈ నేపథ్యంలో అఖిలపక్షంలో భాగమైన అశ్వారావుపేటలోని అన్ని పార్టీల నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అందరూ ఏకమై పాల్గొని విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కావున అఖిలపక్ష పార్టీలు, సంఘటిత అసంఘటిత కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థ కార్మికులు ఉద్యోగు లందరూ ఏకమై ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం అధ్యక్షత వహించగా గన్నిన రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు, సిపిఐ ఎంఎల్ నాయకులు గోకినపల్లి ప్రభాకర్, ఏఐటియుసి నాయకులు పటాన్ జలాల్, సిఐటియు నాయకులు పిట్టల అర్జున్, నరసింహారావు, నూకవరపు విజయకాంత్, జోగిరాజు, జక్కం బలరాం, షేక్ సైదా, శ్రీను, కార్మిక సంఘాల నాయకులు రహమత్, మోర్తజ తదితరులు పాల్గొన్నారు.

# మే 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయండి..

**కొనిజర్ల మే 15 ప్రభాతవార్త :**



20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చెయాలని కొణిజ ర్లమండల కేంద్రంలో గురువారం వామపక్ష,ప్రజా సంఘాల కార్యకర్తల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కొప్పుల కృష్ణయ్య, స్వర్ణ రమేషు, రైతు కూలీ సంఘం నాయకులు పాశం అప్పారావు మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి వాటిని అమలు చేయడం కొరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని, ఈ నాలుగు లేబర్ కోడ్స్ అమలు జరిగితే దేశంలో కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని, కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని, ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని కార్మిక సంఘాలు భావిస్తున్నాయి. దేశంలోనే ఇట్టి పరిస్థితిని సమీక్ష చేసి కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మే 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది . ఆ పిలుపును తెలంగాణ రాష్ట్రంలోనూ ఖమ్మం జిల్లాలోనూ, కొనిజర్ల మండలంలోనూ అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి కాబట్టి మే 20వ తేదీన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటే మూడు రోజులు ముందుగానే మండలంలో ఉన్నటువంటి అన్ని వ్యాపార, వర్తక కేంద్రాలలో సమ్మెకు సంబంధించినటువంటి నోటీసును వారికి అందజేసి సమ్మెను జయప్రదం చేయాలని చెప్పేసి కోరాలని సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున తీసుకుపోయి పాలక ప్రభుత్వం యొక్క కార్మిక ప్రజావ్యతిరేక కార్యకలాపాలను ప్రజల దృష్టికి తీసుకుపోయే దాని కొరకు సంఘాలు విస్తృతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చెరుకుమల్లి కుటుంబరావు, రైతు సంఘం నాయకులు ఎర్రమల మాధవరెడ్డి, తోటపల్లి సీతారాములు, బోయినపల్లి శ్రీనివాసరావు, కెవిపిఎస్ నాయకులు లింగాల ధనరాజ్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బలమాల యోహాను, జోనబోయిన అంజయ్య, తండు సోమయ్య,చింతల వెంకటేశ్వర్లు తదితరులసమవ్వారు.

# పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో నత్త నడకన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మంజూరి

**- 13లో నిర్మాణంలో ఆరు గృహాలు**

**- ఇంకా ప్రారంభించని ఏడుగురు లబ్ధిదారులు**

**కారేపల్లి మే 15 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన కొత్త తండా గ్రామంలో నత్త నడకన నిర్మాణపు పనులు జరుగుతున్నాయి. రెక్కాడితే డొక్కాడని నిరుపేద లబ్ధిదారులు రోజువారి పూట గడవడమే కష్టంగా ఉండటంతో ఆర్థిక వనరులు లేకపోవడంతో మంజూరైన ఇళ్లను ప్రారంభించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అయితే అధికారులు మాత్రం నిర్మాణాలు చేపట్టాలని ఒకవైపు ఆదేశిస్తున్నారు ఈ క్రమంలో ప్రభుత్వం ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తేనే వారు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలుస్తుంది. వివరాల్లోకెళ్తే రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన సింగరేణి మండలం కొత్త తండా గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయి. నిర్మాణం చేపట్టిన నలుగురు లబ్ధిదారులకు వారి అకౌంట్లో లక్ష రూపాయలు జమ చేశారు. ప్రస్తుతం సన్ స్లయిడ్ లెవెల్ కు నిర్మాణాలు వచ్చాయి. ఇంకా ప్రారంభించని ఏడుగురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందితేనే ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఇళ్ల నిర్మాణాలు దించడానికి గృహ నిర్మాణ శాఖ సంబంధించిన అధికారులు బుధవారం గ్రామంలో పర్యటించి మంజూరైన



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ వారం రోజుల్లోపు నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అయితే ఎమ్మెల్యే సమక్షంలో బుధవారం జరిగిన సమావేశంలో ప్రధానంగా లబ్ధిదారులకు ఎలాగైనా ఆర్థిక సహాయం అందేలా చూడాలని ఏపీఎంకు సూచించారు. ఈ విషయమై ఏపీఎం మాట్లాడుతూ కొత్త తండా గ్రామంలో పది డ్వాక్రా గ్రూపు సభ్యులు సక్రమంగా రుణాలు చెల్లించకపోవడంతో డిఫాల్ట్ లిస్టులో ఉన్నాయని అయితేఐదు గ్రూపులకు సంబంధించి సమస్య పరిష్కరించామని మిగతా ఐదు గ్రూపుల సభ్యులకు చర్చించి ఆర్థిక సహాయం అందేలా పరిశీలిస్తామని తెలిపారు. ఇది ఇలా ఉంటే మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలో అర్హులైన లబ్ధిదారు జాబితా ప్రక్రియ పూర్తికాలేదు. పలు గ్రామపంచాయతీలో అర్హులైన లబ్ధిదారుల జాబితా ఎంపిక సక్రమంగా జరగలేదని ఫిర్యాదులు రావడంతో మండల అధికారులు విచారణ చేపట్టారు.

# వైభవంగా గంగమ్మ జాతర

**- సాంప్రదాయ బద్ధంగా బోనాల ఊరేగింపు**

**- జాతరలో పాల్గొన్న జాలే శ్రీను యాదవ్**

**కామేపల్లి, మే 15 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం మున్సిప్ బంజర గ్రామంలో గురువారం నిర్వహించిన గంగమ్మ తల్లి జాతరలో మద్దులపల్లి గ్రామా నికి చెందిన జాలే శ్రీను యాద వ్ పాల్గొన్నారు. అమ్మవారి దర్శ నం అనంతరం జాలే శ్రీను యా దవ్ మాట్లాడుతూ మూడు రో జులపాటు జరగనున్న గంగ మ్మ జాతర లో తొలి రోజు బోనాలు చెల్లించడం, శుక్రవా రం వరద పాయసం, గంగమ్మ కళ్యాణం జరుగుతుందన్నారు. యాదవుల కులదైవం అయిన గంగమ్మ తల్లిని నిత్యం పూజి స్తుంటారని, గంగమ్మ తల్లిని శక్తివంతమైన గ్రామ దేవతగా భావిస్తారని తెలిపారు. అమ్మ వారిని చాలా మంది భక్తులు దర్శించుకుంటారని, గంగమ్మ





తల్లిని దర్శించుకున్న వారి కోరి కలు నెరవేరుతాయని నమ్ము తారని తెలిపారు. గంగమ్మ తల్లి తమను చల్లగా కాపాడాలని కోరుకుంటూ జాతర మహోత్సవం నిర్వహిస్తున్నా అన్నారు. అమ్మవార్లకు అత్యం త భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకొని పిండివంటలు వండుకొని పిల్ల పాపలు బంధువులతో కలిసి సరదాగా గడుపుతారని వివ రించారు. ఈ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా జరిగే జాతరలో మూడు రోజులు పాటు గ్రామీణ సంస్క ృతిని ప్రతిబింబించేలా గ్రామంలోని యువతీ యువకులు, మహి ళలు కోలాటం డాన్స్ లు ఆడుతారని యాదవ్ కుల పెద్ద గొల్ల రేలా భద్రయ్య, సారగొల్ల జక్కుల కృష్ణ ఆధ్వర్యంలో పెద్ద గ్రామ ప్రజలు పాల్గొని సమిష్టం గా ఈ జాతరను నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి**

**- అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి**

**- సాగు నీటిని ఆదా చేయండి - భావితరాలకు అందించండి**

**- మన ఆరోగ్యం నేల ఆరోగ్యం కాపాడుకోవడానికి కృషి చేయండి**

**- తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ నల్లమల వెంకటేశ్వరరావు**

కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:

మన ఆరోగ్యం కాపాడుకోవాలంటే ముం దుగా నేల ఆరోగ్యం కాపాడాలని తెలం గాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ కోఆర్డినేటర్ నల్లమల వెంకటేశ్వరరావు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే.రవికుమార్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పాతలింగాల రైతు వే దికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమన్ని వైరా కృషి విజ్ఞాన కేంద్రం, ఖమ్మం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడు తూ రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకే రసాయనాలను వినియోగించాలని సూచించారు. పంట మార్పిడిని పాటించా లని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని అ న్నారు. ఉద్యాన శాస్త్రవేత్త డా. వి.చైతన్య, మాట్లాడుతూ సాగు నీటిని ఆదా చేయా లని బావి తరాలకు అందించాలని విజ్ఞ ప్తి చేశారు. చెట్లను పెంచాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశా



రు. రైతులు పంట పొలాలను కాల్చకూడా ఉండాలని, పంట వ్యార్థాలనూ భూమిలో నే కలియదున్నాలని కోరారు. రైతులు నూ తన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, పంటలో శాస్త్రవేత్తలు సూచనల మేరకు మేలైన యాజమాన్య పద్ధతులు పాటిం చాలని కోరారు. పంట వైవిధ్యకరణ చేపట్టాలని, మార్కెట్ కి అనుకూలమైన మం చి ధర వచ్చే పంటల గురుంచి రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మం డల వ్యవసాయ అధికారి భూక్యా తారా దేవి, కామేపల్లి వెటర్నరీ డాక్టర్ జి.నాగు లు, ఉద్యాన అధికారి వేణు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, డా.బి.శ్రీనివాస రావు, ఏఈవో బి.జగదీశ్వర్, మండల కాం గ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహరెడ్డి, కామేపల్లి సొసైటి ఉపాధ్యక్షులు గుజ్జర్లపూ డి రాంబాబు, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, రైతు ప్రతినిధులు దమ్మా లపాటి సత్యనారాయణ, వింజం నాగభూ షణం, రైతులు భారీగా పాల్గొన్నారు. అ నంతరం ఏవో బి.తారా దేవి ఆధ్వర్యంలో రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, వ్యవసాయ కోఆర్డినేటర్ నల్లమల వెంకటేశ్వరరావును రైతులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

వైరా, మే15, ప్రభాతవార్త:



వైరా మండల సిరిపురం వద్ద గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే పనులను మంత్రవర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు ఘనస్వాగతం పలికారు. జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పుచ్చకాయల వీరభద్రం, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, వడ్డే నారాయణరావు, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్, మచ్చా బుజ్జి, మట్టూరి నాగేశ్వరరావు, దార్న రాజశేఖర్, జవ్వాజి నాగరాజు, తేల్లూరి వీరయ్య, చింతనిప్పు మాధవరావు, రావూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం నాయక్**

**కామేపల్లి, మే 14 ప్రభాతవార్త:**

కామేపల్లి సిపిఎం మండల క మిటీ సమావేశం మద్దులపల్లి గ్రామంలో కిన్నెర రామచంద్ర య్య అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో వైరా డివిజన్ కార్యదర్శి భూ క్య వీరభద్రం నాయక్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా నాలుగు చట్టాలను తీసుకువ చ్చి రైతులు, కార్మికులను రోడ్డు న పడేయాలని చూస్తుందని విమర్శించారు. కామేపల్లి మండలంలో ఈనెల 20న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో పార్టీలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైతులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు గ్రామ పంచాయతీ వర్కర్లు, మధ్యా హ్నా భోజన వర్కర్లు, హమాలీ వర్కర్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లు మేట్లు సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో కొత్త పథకాలు 60 సంవత్సరాలు దాటిన వ యసు వాళ్ళు, భూమి కలిగిన రైతులను అర్హులుగా ప్రకటిం చబోతుందని అన్నారు. మ ధ్యాహ్నా భోజన వర్కర్లను, ఆశ వర్కర్లను తొలగించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ దేశం లో పనిచేస్తున్న సమస్త కార్మిక వర్గాలను తగ్గించాలని, 8 గంట ల పని నుండి తప్పించి 12 గం టల పనిని కల్పించే విధంగా మోడీ ప్రభుత్వం నూతన చట్టా లను తీసుకువచ్చి సమస్త ప్ర జానీకంపై భారవేయటానికి సిద్ధంగా ఉందని వాటన్నిటికీ వ్యతిరేకంగా పోరాటాలు చేయ కుంటే రాబోయే రోజులలో ఈ దేశంలో ప్రజల మనుగడ ఉం డబోదని ఆయన అన్నారు. అందుకు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో సిపిఎం జిల్లా కమిటీ స భ్యులు దుగ్గి కృష్ణ, పార్టీ సీని యర్ నాయకులు ఇంజం నాగభూషణం, మండల కార్య దర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బాధావత్ శ్రీను, అరేం లక్ష్మి, మేడ నాగేశ్వరావు, ఆడప రా మనాదం, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిద్దాం..

## - ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి క్రాంతి కుమార్



**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త :**

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక హక్కులను కాలరాసి కార్మికులను తిరిగి బానిసలుగా మార్చేలా కుట్రలు పన్నుతున్నదని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల సమ్మె హక్కును భగ్నం చేయడం , బోనస్ యాక్టును రద్దు చేయడం , గ్రాట్యుటీ చట్టాన్ని యజమాన్యానికి అనుకూలంగా మార్చడం , కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం , ఉద్యోగులకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడం , యాజమాన్యాలకే నిర్ణయాధికారం ఉండడం , కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడం వంటి కుట్రలను పన్నుతున్నదని క్రాంతి కుమార్ ఆరోపించారు. ఇప్పటికే 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నించడం , ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు మే 20న సార్వత్రిక ఒక రోజు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జాతీయ స్థాయిలో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మరియు ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ నాయకత్వంలో ఐఎన్టియుసి దేశవ్యాప్త సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటిస్తున్నదని తెలియజేశారు.కార్మికులంతా ఐకమత్యంతో ఉండి ఈ సమ్మెను విజయవంతం చేయవలసిన అవసరం ఉందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడని వ్యతిరేకించడం తో పాటుగా , సింగరేణిలో నూతనంగా బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని , పెర్క్స్ పై విధిస్తున్న ఇన్కమ్ టాక్స్ ను తిరిగి కార్మికులకు యాజమాన్యం చెల్లించాలని , కార్మికులకు కనీస పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల తో ఈ సమ్మెకు జాతీయ సంఘాలు పిలుపునిచ్చాయి. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశ జీడీపీ వృద్ధిలో తమ వంతుగా కీలక పాత్ర పోషిస్తున్న దేశ కార్మిక శక్తిని కాపాడుకోవడానికి , కార్మికుల కుటుంబాలను నిలబెట్టుకోవడానికి , మే 20 న చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు.అదేవిధంగా కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం సింగరేణి బొగ్గు బ్లాక్ లను వేలం పాటలో పెట్టి ఇప్పటికే రెండు మూడు బ్లాకులను ప్రైవేటు వారికి కట్టబెట్టింది. ఇప్పటికైనా కార్మిక వర్గం అంతా ఐకమత్యంతో ఉండి సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని గ్రహించాలి.136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల వల్ల సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులంతా ఐక్యంగా పోరాడవలసిన అవసరం ఉన్నదని అందులో భాగంగా మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయవలసిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మికుల పక్షాన ఐఎన్టియుసి యూనియన్ ఎల్లప్పుడు పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా క్రాంతి కుమార్ తెలిపారు.

# హైవే రోడ్‌పై మూడు ఇవ్వడం దేశ చరిత్రలోనే ఇదే ప్రధమం

## - తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**కల్లూరు, మే 15, ప్రభాతవార్త:**

దేశ చరిత్రలో నే ఒక నియోజకవర్గం లో హైవే రోడ్ పై మూడు సర్వీసు రోడ్లు సత్తుపల్లి నియోజకవర్గంలో ఇవ్వటం ఇదే ప్రథమం అని ఆ ఘనత మీ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి, సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం కల్లూరు మండలం లింగాల గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు పనులను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా తుమ్మల మీడియా సమావేశం లో మాట్లాడుతూ జులై 2 వ తారీకు కెల్లా హైవే రోడ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. రైతుల కోసం అన్ని ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు ఇవ్వాలి అని అధికారులకు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో హైవే పై మూడు సర్వీసు రోడ్లు లు ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి సహకరస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి , తుమ్మల, పొంగులేటి లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. తుమ్మల తో కలిసి హైవే రోడ్ పనులు పరిశీలించి, సత్తుపల్లి నియోజకవర్గ రైతు సోదరులతో మాట్లాడారు.



అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ లను రైతు సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రావి నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగ, కాంగ్రెస్ మండల నాయకులు, పసుమర్తి చంద్రరావు, ఏనుగు సత్యంబాబు, లక్కినేని కృష్ణ, పోటు సత్యం, పోటు అర్జున్ రావు, తక్కెళ్ళపూడి దుర్గాప్రసాద్, పెద్దబోయిన శ్రీనివాసరావు, మాడిశెట్టి శ్రీనివాసరావు, జక్కు కృష్ణయ్య, తురాబలి, దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి శ్రీనివాసరావు, దేవరపల్లి మంగపతి,ఆలకుంట నరసింహారావు, బానోత్ వంశి, పుల్లయ్య పాల్గొన్నారు.

# దేవరపల్లిని పరామర్శించిన సండ్ర


**కల్లూరు, మే 15, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు, తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ ఇటీవల హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదంలో కారు ధ్వంసం అయి తన డ్రైవర్ కు కాళ్లు విరిగిన విషయము పాఠకులకు విదితమే. అందులో భాగంగా పట్టాభిరామ్ హైదరాబాద్ లో గల ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పట్టాభిరామ్ తన నివాస గృహమైన లింగాల గ్రామానికి గురువారం తన అనుచరులతో చేరుకుని పట్టాభిరామ్ ను రోడ్డు ప్రమాదం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. పట్టాభిరామ్ కారు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కొర్లగూడెం సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి కళ్యాణ్ కిషోర్ లను కూడా గురువారం ఆయన నివాస గృహము లింగాల గ్రామంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు, ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ, దేవరపల్లి భాస్కరరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వేమ కృష్ణ, మేకల కృష్ణ, కళ్యాణ్, కిషోర్, పట్టాభిరామ్ ప్రధాన అనుచరులు నలజాల హరీష్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు

## - ప్రకృతితో గో ఆధార్ జైవిక్ సోలంబి కృషి

**కల్లూరు, మే 15, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం పుల్లయ్య బంజరు రామాలయం సమీపంలో కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ప్రకృతి తో ఆధారిత వ్యవసాయ పంటలు పండించుటకు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (పరిశీలికులు) విజయ భాస్కర్ రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, రైతు యొక్క విధి విధానాలను, పంటల ప్రాముఖ్యత గురించి, ప్రభుత్వము వలన రావలసిన, రైతుపథకాలను గురించి క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కిసాన్ సంఘం అధ్యక్షులు వంగల శ్రీనివాసరావు, పుల్లయ్య బంజర గ్రామ రైతులు, బుర్రి వెంకట రామారావు, కృష్ణంశెట్టి నరసింహారావు, కురువెల కృష్ణమాచారి, వి రాంబాబు,తాండ లక్ష్మణరావు, నున్న లక్ష్మయ్య, పసుపులేటి మల్లేశ్వరరావు, బుర్రి రామకృష్ణ, నరసింహారావు, కిషోర్, రాధాకృష్ణ, బుర్రి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




# శివ వేణు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే...

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు మాతృమూర్తి శివా లక్ష్మి తయారమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ సహకార జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందములు గురువారం బెతుపల్లిలోని శివ వేణు స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన మన్నేని రాఘవయ్య దశదిన కర్మలు కు మంత్రి తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీను, సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,బుక్కా కృష్ణవేణి, మలిరెడ్డి మురళి రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..



# నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర



**కల్లూరు, మే 15, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం ఎర్ర బంజరు గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరు సురేష్ భారతమ్మ ల కుమార్తె శ్రీలత వెడ్స్ బలరాం ల వివాహం ఇటీవల జరగ్గా సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం వారి నివాసంకు వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మండల నాయకులు మేకల కృష్ణ, పెడకంటి రామకృష్ణ, ఖమ్మం పాటి రమేష్, మార్తాల పిచ్చిరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తలు సైనికుల్లాగ పని చేయాలి



- టిడిపి రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు పిలుపు

- చెరువుమాధారం గ్రామ టిడిపి కమిటి అధ్యక్షుడుగా గోవిందరావు ఎన్నిక

**నేలకొండపల్లి, మే 15 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగ పని చేయాలని టిడిపి రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా గ్రామాలలో టిడిపి శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గురువారం చెరువుమాధారం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకుడుగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ చెరువుమాధారం గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి అధ్యక్షుడుగా సత్యాల గోవిందరావు, ఉపాధ్యక్షుడుగా మహేశ్వర వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా నాగళ్ళి బాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పిట్టల చలపతి, దాసరి సాయి, కార్యదర్శులుగా గణిత శ్రీకాంత్, చోడం నరేష్, సత్యాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కాసగాని వెంకటేశ్వరును ఎన్నిక చేసారు. ఈ మేరకు కమిటి కార్యవర్గంకు ఎన్నిక నియామకం పత్రాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో మరొక ఎన్నికల పరిశీలకుడు నేలకొండపల్లి మండల టిడిపి ఉపాధ్యక్షుడు గుండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- సిపియం నేతలు పిలుపు

- నేలకొండపల్లిలో సిపియం పార్టీ విస్తృత ప్రచారం



**నేలకొండపల్లి, మే 15 ప్రభాతవార్త:** ఈనెల 20వ తేదీన జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘం, వ్యవసాయ కూలీ సంఘం, ఉమెన్స్ వర్కర్స్, స్కీమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపియం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నేలకొండపల్లిలో భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ సిపియం, సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, రైతు, కూలీ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడాన్ని నిరసిస్తూ ఈనెల 20వ తేదీన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ నకు పిలుపు ఇచ్చినట్లు వారు చెప్పారు. అనేక పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వాలు కార్మికులు, రైతులు, కూలీలు, ఇతర ప్రజానీకం హక్కుల రక్షణ కోసం 42 చట్టాలను చేశాయన్నారు. తద్వారా నేడు ఆయా చట్టాల ద్వారా అనేక ఫలితాలను ప్రజలు పొందుతున్నారన్నారు. ప్రజలు పోరాడి సాధించిన 42 చట్టాలను నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పి పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు మేలు చేసేందుకు కుట్ర చేసిందని వారు విమర్శించారు. ఇప్పటికే అనేక ప్రాంతాలలో ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 10 నుండి 12 గంటలపాటు వెట్టిచాకిరి చేయించుకుని పరిశ్రమల యాజమాన్యాలైన పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులను పూర్తిగా తగ్గించిందని, తెలంగాణ రాష్ట్రానికి కేవలం 6 కోట్ల పని దినాలు మాత్రమే కేటాయించడం పేదల పొట్ట కొట్టడమేనన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక, రైతు, కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన భారత్ బంద్ లో అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, సిపియం పార్టీ మండల నాయకులు దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపారావు, దుగ్గి నరసింహారావు, శీలం అప్పారావు, బొడ్డు మధు, పెద్దిరాజు నరసయ్య, గుత్తా లక్ష్మి నరసయ్య, కాల్వ కోటేశ్వరరావు, కంటు పుల్లయ్య, పెదపాక మల్లేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, రాయపాటి వినోద్, దండా సైదారావు, పొన్నం శివరాజు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాపాడాలి...

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు

- నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలు తొలగించండి

- బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి, మే 15 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి రెవెన్యూ పరిధిలో ఉన్న శనగకుంట చెరువు శిఖంలో నిబంధనలు అతిక్రమించి కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్న వారిపైన తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కరుణ శ్రీ కి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కుంట పరిధిని, హద్దులను సర్వే చేసి, 1952 రికార్డులో ఉన్న విధంగా సర్వే నంబర్ 201 ప్రకారం మొత్తం విస్తీర్ణం ను గుర్తించి, కబ్జాల కు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు శిఖం భూములు, అందులోనూ ప్రధాన రహదారి వెంబడి అత్యంత విలువైన కోట్ల రూపాయల విలువ గల చెరువు భూములను కబ్జా కాకుండా కాపాడాలని కోరారు. వినతి పత్రం అందచేసిన వారిలో అడేపు సతీష్, బారి రమేష్, బారి సతీష్ తదితరులు ఉన్నారు.

**తప్పుడు నివేదికలు ఇచ్చే అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...**

ప్రలోభాలకు గురి అయి, సర్వే నంబర్ 201 ఆధారంగా, 1952 నాటి రికార్డుల ప్రకారం కాకుండా రైతు పట్టా పుస్తకం ప్రకారం నివేదికలు సిద్ధం చేస్తున్న అధికారులు పైన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి వెనువెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ప్రజా క్షేత్రంలో పరాభవం తప్పదు అని హెచ్చరించారు. కోట్ల రూపాయల విలువ చేసే చెరువు భూములకు లక్షల రూపాయలు చేతులు మారాయని విమర్శలు వినిపిస్తున్నాయని దుయ్యబట్టారు. నాటి రికార్డులను పరిశీలించకుండా కేవలం కంటి తుడుపు చర్యగా సర్వే చేసి, ఆక్రమణలకు పాల్పడిన వారికి అనుగుణంగా నివేదిక సిద్ధం చేయాలని చూస్తే అధికారులపై చట్టం ప్రకారం చర్యలు తీసుకొనే వరకు పోరాడుతామని అన్నారు. అట్టి అధికారులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని, త్వరలో కలెక్టర్ ని కలిసి వివరాలు అందిస్తామని, అదేవిధంగా తప్పుడు నివేదికలు ఇచ్చే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# కూసుమంచి వజ్ర ఆసుపత్రికి అరుదైన గౌరవం..

- మంత్రి సీతక్క చేతుల మీదుగా విస్సా హెల్త్ ఎక్స్ అవార్డు

- ఉత్తమ గ్రామీణ వైద్యశాల సేవ విభాగంలో అవార్డు

- అవార్డు అందుకున్న ఎండీ ఇంటూరి నాగరాజు చౌదరి

**కూసుమంచి, మే 15 (ప్రభాతవార్త) :**




ప్రజలకు సేవ చేయడంలో ముందుండే ఇంటూరి నాగరాజు చౌదరికి చెందిన స్వంత ఆసుపత్రికి అరుదైన గుర్తింపు లభించింది. ఆసుపత్రి పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుండటంతో ప్రభుత్వం నుంచి గుర్తింపు లభించింది.. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డును పొందారు.. వారి నుంచి ప్రశంసలు అందుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించిన కేటగిరిలో కూసుమంచి వజ్ర ఆసుపత్రికి విస్సా హెల్త్ ఎక్స్ అవార్డ్ 2025 అందించింది. వజ్ర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ ఇంటూరి నాగరాజు చౌదరి ఆ అవార్డును అందుకున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమం శాఖల మంత్రి సీతక్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా విస్సా హెల్త్ ఎక్స్ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో గ్రామీణ పేద ప్రజలకు తక్కువ ఖర్చులో మెరుగైన వైద్య సేవలు అందించినందుకు ఈ అవార్డు అందించినట్లు నాగరాజు చౌదరి వెల్లడించారు. అత్యంత విశ్వసనీయమైన ప్రతిష్టాత్మకమైన హెల్త్‌కేర్ ఎక్స్




అవార్డును వివిధ విభాగాల్లో హైదరాబాద్ జేఆర్సీ కన్వెన్షన్ హాల్లో అందించినట్లు వెల్లడించారు. అవార్డు గెలుచుకున్న వజ్ర ఆసుపత్రి మరింత విశ్వాసం, ప్రామాణికతను అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. లోతైన పరిశోధన, సర్వే ప్రక్రియ నాణ్యత, అనుభవం, అర్హతలు, కస్టమర్ అభిప్రాయం మొదలైన పరిమితులపై వివిధ విభాగాల్లో విజేతలను ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నామినేషన్లలో తమ ఆసుపత్రి ఈ అవార్డు దక్కించుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వజ్ర ఆసుపత్రికి అవార్డు రావడంతో ఆ ఆసుపత్రి బాధ్యులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. మండల ప్రజలు అభినందనలు తెలిపారు.




# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం...



**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త :** సత్తుపల్లి డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12:00 వరకు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఫిర్యాదులు, సలహాలు, సూచనల కొరకు 9959225962 కు ఫోన్ చేసి డిపో మేనేజర్ తో మాట్లాడవచ్చునని అన్నారు. ఈ సదా అవకాశాన్ని సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# జులై 15 కల్లా గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేయండి





## దేశంలో ఎక్కడా లేనివిధంగా సత్తుపల్లిలో మూడు ఎగ్జిట్ లు

## సర్వీసు రోడ్లు మంజూరు కి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తా

## గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు తీరు పరిశీలించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి మే 15 ప్రభాతవార్త**

ఖమ్మం టుదేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా( ఎన్ హెచ్ ఎ ఐ ) గ్రీన్ ఫీల్డ్ హైవే పచ్చటి పొలాల మధ్య 163 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుతో కలిసి గురువారం పనుల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి, అధికారులతో కలిసి వేంసూరు నుండి ధాంసలాపురం వరకు ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే గుండా ప్రయాణిస్తూ, క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో 3 ప్యాకేజులుగా విభజించి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. పనులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, సమస్యలు గురించి తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జులై 15 కల్లా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుకి మూడు ఎగ్జిట్ లు పొందిన నియోజకవర్గం దేశంలో సత్తుపల్లి అని ఈ సందర్భంగా మంత్రి తుమ్మలన్నారు. అలాగే ఈ రహదారికి సర్వీస్ రోడ్లు నామ్స్ లో లేనప్పటికీ ఈ ప్రాంతం వ్యవసాయ ప్రాంతం కావడంతో ఈ రోడ్లు రైతులకి అవసరం దృష్టియా కేంద్రమంత్రి నితిన్ గడ్గరి దృష్టికి తీసుకెళ్లి మంజూరు కి కృషి చేస్తానని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రహదారి మూడు ప్యాకేజీల కింద నిర్మిస్తున్నప్పటికీ ప్యాకేజీ1 క్రింద తల్లంపాడు నుండి సోమవరం వరకు 30 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం రూ. 772.11 కోట్ల అంచనాలతో చేపట్టగా, 75 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఇట్టి ప్యాకేజీలో 32 స్ట్రక్చర్లు ఉండగా, 29 పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎన్ఎస్పి కాల్వలో పిల్లర్ల విషయమై అలైన్మెంట్ లో కాస్త ఆలస్యం అవగా, ప్రస్తుతం పనులు వడివడిగా సాగుతున్నాయన్నారు.ప్యాకేజీ2 కింద సోమవరం నుండి చింతగూడెం వరకు 27 కి.మీ. మేర రూ. 637.11 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 81 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇట్టి ప్యాకేజీలో 39 స్ట్రక్చర్లకు గాను 35 నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు.ప్యాకేజీ3 క్రింద చింతగూడెం నుండి రేచర్ల వరకు 38 కి.మీ. మేర రూ. 804.69 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 85 శాతం పనులు పూర్తయినట్లు మంత్రి తుమ్మల అన్నారు. ఈ ప్యాకేజి కి సంబంధించి 55 స్ట్రక్చర్లు ఉండగా, 51 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. పనుల పురోగతికి ఎటువంటి సమస్యలు లేవని, అన్ని ప్యాకేజీలలో పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం ఎంతో ఆదా అవుతుందని, రవాణా వ్యవస్థ మెరుగవుతుందని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానందు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి కాంగ్రెస్ ప్రముఖులు బండి గురునాథరెడ్డి వెల్ది జగన్మోహనావు చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు భీమిరెడ్డి సుబ్బారెడ్డి దొడ్డ శ్రీనివాసరావు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉపాధ్యాయులుగా సమాజంలో మీ బాధ్యత ఎంతో ఉన్నతమైనది

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,

పాల్వంచ టౌన్, మే 15 – ప్రభాతవార్త:



ప్రత్యేక అవసరాలు గల పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వారికి కూడా సాధారణ పిల్లల వలె భవిష్యత్తు మీద నమ్మకాన్ని కలిగించడంలో ప్రత్యేక ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పాల్వంచలోని కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని భవిత కేంద్రాలకు కావలసిన మౌళిక వసతులను సమకూర్చడానికి తన వంతుగా తప్పక కృషి చేస్తానని, జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారికి కావలసిన ఉపకరణాలను అందించడం, అలాగే వారికి అనుకూలమైన విద్యను అందించడం తదితర కార్యక్రమాలను ప్రత్యేక ఉపాధ్యాయులు అత్యంత అంకితభావంతో చేపట్టాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాల్వంచలో జరుగుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం శిబిరాన్ని సందర్శించి, సాంఘిక శాస్త్రం సమాజం బాగుపడటానికి ఎంతో కీలకమని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కేవలం ఉపాధ్యాయులు గానే కాక సాంఘిక కార్యకర్తలుగా వ్యవహరించి బాలలను ఉత్తమ పౌరులుగా సమాజానికి అందించవలసిన బాధ్యత ఉంటుందని దిశానిర్దేశం చేశారు. ఇదే కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బూడిదగడ్డను కూడా సందర్శించి అక్కడ గణిత ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా శిబిరంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్. కె. సైదులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధురవాణి, మంగమ్మ, తులసి లతోపాటు వివిధ సబ్జెక్టుల డీఆర్పిలు కూడా పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

## ప్రతి వారం ఆయిల్ పామ్ ఫీల్డ్ విజిట్

## అధికారుల సమీక్షలో కలెక్టర్



**ఖమ్మం, మే 15, ప్రభాతవార్త**

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను, కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుందని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్ తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, పాల్గొన్నారు.